ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

కడప

జిల్లా వార్తలు

3

మంగళవారం 15 జూలై 2025





దేవునికడపలో రూ.22.30లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మాధవి, చిత్రంలో టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి, కమిషనర్ మనోజ్‌రెడ్డి తదితరులు

సమ్మె సైరన్

- ఇంజనీరింగ్ కార్మికులంతా విధుల బహిష్కరణ
- ప్రత్యామ్నాయ ఏర్పాట్లలో మున్సిపల్ అధికారులు

ప్రొద్దుటూరు, జూలై 14(ఆంధ్రజ్యోతి): మున్సిపాలిటీలో ఔట్‌సోర్సింగ్ కింద దశాబ్దాలుగా పనిచేస్తున్న ఇంజనీరింగ్ విభాగపు కార్మికులు తమ న్యాయమైన హక్కుల కోసం సోమవారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె బాట పట్టారు. అందులో భాగంగా ప్రొద్దుటూరు మున్సిపాలిటీలో సీఐటీయూ అనుబంధ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ కార్మికులు విధులు బహిష్కరించి సమ్మెలోకి దిగారు. మున్సిపల్ కార్యాలయం ఎదుట శిబిరం వేసుకుని వంటావార్పు చేపట్టారు. ఇంజనీరింగ్ కార్మికులంతా సమ్మెబాట పట్టడంతో పంప్ హౌస్‌ల వద్ద ఆపరేటర్లు లేరు. రిజర్వాయర్ల వద్ద నీళ్లు విడిచే కార్మికులు లేరు. మెయిన్ ఆఫీసులో పనిచేసే కంప్యూటర్ ఆపరేటర్లు సిబ్బంది లేక పరిపాలన అంతా స్తంభించి పోయింది. దీంతో మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి రెగ్యులర్ ఉద్యోగులకు పంప్ హౌస్‌లు, రిజర్వాయర్ల వద్ద డ్యూటీలు వేశారు. అలాగే ఆఫీసులో పురసేవలు బంద్‌కావడంతో పన్నుల చెల్లింపులు నిలిచి పోయాయి. పైప్‌లైను లీకేజీలు వచ్చినా నీటి సరఫరా బంద్ అవుతుంది. స్ట్రీట్ లైట్ సిబ్బంది సైతం సమ్మెలో ఉండటం వలన పట్టణంలో స్ట్రీట్‌లైట్లు వెలగని పరిస్థితి ఏర్పడనుంది. ఇదే తీరులో సమ్మె కొనసాగితే ప్రజలకు అందే అన్ని మున్సిపల్ సేవలు బంద్ అవుతాయని కార్మిక నేతలు హెచ్చరిస్తున్నారు.



ప్రొద్దుటూరులో సమ్మెలో పాల్గొన్న మున్సిపల్ ఔట్‌సోర్సింగ్, ఇంజనీరింగ్ విభాగపు వర్కర్లు

డిమాండ్లు నెరవేర్చేవరకు సమ్మె విరమించం

ఇంజనీరింగ్ విభాగపు కార్మికులు, ఉద్యోగులకు రూ.26 వేల జీతంతో పాటు సంక్షేమ పథకాలు వర్తింప చేసేవరకు సమ్మె విరమించబోయేది లేదని సీఐటీయూ జిల్లా కార్యదర్శి సత్యం స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కార్మిక నేతలు సత్యం, సాల్మన్, విజయ్‌కుమార్, గంగాధర్, పద్మ మాట్లాడుతూ కేవలం రూ.15,000 జీతంతో పెరిగిన ధరలకు అనుగుణంగా కుటుంబపోషణ భారం అయిందని అన్నారు. ట్రెజరీ ద్వారా జీతాలు అందుతున్నాయనే సాకుతో తమను ప్రభుత్వ ఉద్యోగులుగా చూపడంతో సంక్షేమ పథకాలేవీ అందడం లేదన్నారు. 20 రోజులకు పైగా నిరవధిక దీక్షలు చేపట్టి సమ్మె గురించి నోటీసులు ఇచ్చినా ప్రభుత్వంలో చలనం లేదన్నారు. ఎన్నికల ముందు చంద్రబాబు ఇచ్చిన హామీలను అమలుచేయాలని కోరారు. కాగా.. మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమ్మెకు మద్దతుగా మున్సిపల్ పారిశుధ్యకార్మికులు బుధవారం నుంచి సమ్మెబాట పట్టనున్నట్లు అధికారులకు నోటీసులు ఇచ్చారు.

రేపటి నుంచి సమ్మెలోకి మున్సిపల్ కార్మికులు

కడప ఎర్రముక్కపల్లె, జూలై 14 (ఆంధ్రజ్యోతి): జీతాలు పెంచాలని కోరుతూ 16వ తేదీ బుధవారం నుంచి మున్సిపల్ కార్మికులు సమ్మెబాట పట్టనున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం కడప కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ రాకేశ్‌చంద్ర్‌కు వినతిపత్రం ఇచ్చారు. జీఓ 36 ప్రకారం ఇంజనీరింగ్ కార్మికులకు జీతాలు పెంచాలి, జీఎంఎస్ నెంబర్ 11 ద్వారా మున్సిపల్ కార్మికులతో చేసిన ఒప్పందాలను, పొరపాట్లను సరిదిద్దాలి, కార్మికులను రెగ్యులర్ చేయాలి తదితర డిమాండ్లను అమలు చేయాలంటూ మున్సిపల్ కార్మికులు సమ్మె చేయనున్నారు. దీనితో మున్సిపల్ కార్మికులు చేపట్టిన సమ్మె కాలంలో కడప కార్పొరేషన్ పరిధిలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా మున్సిపల్ అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నారన్నారు.



అడిషనల్ కమిషనర్ రాకేశ్‌చంద్రన్‌కు వినతిపత్రం ఇస్తున్న మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు

అభివృద్ధి పనులకు అడుగులు

- కడపలో రూ.10.68 కోట్లతో 127 పనులు ప్రారంభం

(కడప - ఆంధ్రజ్యోతి): కడప కార్పొరేషన్‌లో అభివృద్ధి పనులకు అడుగు పడింది. 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.14.13 కోట్ల వ్యయంతో రెండు మాసాల క్రితం 142 పనులకు టెండర్లు నిర్వహించారు. అయితే అధికారుల అలసత్వం వల్ల పను లు మొదలుకాలేదు. ఈ విషయాన్ని ఆంధ్రజ్యోతిలో 'అటకెక్కిన అభివృద్ధి పను లు' అంటూ సోమవారం కథనం ప్రచు రితమైంది. టెండర్లు పూర్తయి అగ్రిమెంటు కుదుర్చుకున్నా పనులు మొదలు కాకపో వడం విమర్శలకు తావిచ్చింది. ఈ నేప థ్యంలో కడప ఎమ్మెల్యే ఆర్.మాధవి సోమ వారం సాయంత్రం దేవునికడపలో రూ.22.30 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేసి శిలాఫలకం ఆవిష్కరించారు. అలాగే నగరంలో మొత్తం రూ.10.68 కోట్లతో చేపట్టనున్న 127 పనులకు ఇక్కడి నుంచే శంకుస్థాపన చేశారు. ఈ మేరకు టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు ఆర్.శ్రీనివాసరెడ్డి, కమిషనర్ మనోజ్‌రెడ్డి, ఇతర అధికారులతో కలిసి పనులకు ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, పొలిట్‌బ్యూరో సభ్యుడు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కడప కార్పొరేషన్ అభివృ ద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంద న్నారు. ఇందులో భాగంగానే ఆర్థిక సంఘం నిధులతో 127 చోట్ల సీసీ రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సరఫరా, ఇతర పను లు మొదలుపెడుతున్నామని అన్నారు. పనులన్నీ నాణ్యతగా జరుగుతాయన్నారు. కడప అభివృద్ధికి ఇచ్చిన హామీల్లో ప్రతి ఒక్కటీ అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సుబ్బారెడ్డి, కృష్ణారెడ్డి, సుదర్శన్‌రెడ్డి, గోపి, ఎద్దుల శంకర్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

కడపలో స్మార్ట్ కిచెన్

- జిల్లాలో ఇదే మొదటిది
- ఆరునెలల్లో జిల్లా మొత్తం స్మార్ట్ కిచెన్లు

కడప ఎడ్యుకేషన్, జూలై 14 (ఆంధ్రజ్యోతి): మధ్యాహ్న బడి భోజనం మంచి రుచి, నాణ్యత, పరిశుభ్రతతో అందించేందుకు కడపలో స్మార్ట్ కిచెన్‌ను ప్రారంభించామని కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి తెలిపారు. హబ్ అండ్ స్పోక్ పద్ధతిలో ఒక మొబైల్ యాప్ ద్వారా స్మార్ట్ కిచెన్ పనితీరును పర్యవేక్షణ చేస్తామన్నారు. స్మార్ట్ కిచెన్ ఏర్పాటు చేసిన పాఠశాలలో మునుపటి కంటే 20 నుంచి 30శాతం విద్యార్థులు ఎక్కువగా మధ్యాహ్న భోజనం చేస్తున్నారని తెలిపారు. ప్రతి కిచెన్‌కు 3కిలోవాట్‌ల సోలార్ పవర్ జనరేషన్ యూనిట్స్ సౌకర్యం కల్పించామన్నారు. మిగిలిపోయిన భోజన పదార్థాలు, కూరగాయల వ్యర్థాలను మిథైల్ గ్యాస్‌గా మార్చి వంటకు ఉపయోగిస్తున్నామన్నారు. వంట సిబ్బందికి శిక్షణ ఇప్పించి వంటల్లో న్యూట్రిషన్ విలువలు పోకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో మొదటిసారిగా స్మార్ట్ కిచెన్ ఏర్పాటు చేశామని, ఈనెల 24, 25 తేదీలలో సీకేదిన్నె, జమ్మలమడుగు మండలంలో నాలుగైదు స్మార్ట్ కిచెన్లను ప్రారంభిస్తామన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రూ.10లక్షలు గ్రాంట్‌ను మంజూరు చేశారని, మిగతా జిల్లా నిధులను ఖర్చు చేశామన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్మార్ట్ కిచెన్ విధానాన్ని జిల్లావ్యాప్తంగా నిర్వహించాలని ఆదేశాలు జారీచేశారని తెలిపారు. వచ్చే ఆరు నెలల్లో జిల్లా మొత్తం స్మార్ట్ కిచెన్లను ఏర్పాటు చేయనున్నామన్నారు. ప్రతి స్మార్ట్ కిచెన్‌లో ఒక సీసీటీవీ ఏర్పాటు చేస్తామని, అలాగే ఒక సెంట్రల్ మానిటరింగ్ యూనిట్ ద్వారా వీటిని పర్యవేక్షిస్తామని స్పష్టంచేశారు. ఈ మేరకు కలెక్టరేట్ నుంచి కలెక్టర్ పేరుతో సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు.



స్మార్ట్ కిచెన్ రూమ్

ఏపీపీఎస్సీ పరీక్షలను పటిష్టంగా నిర్వహించాలి

కడప కలెక్టరేట్, జూలై 14 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ కళాశాలల్లో లెక్చరర్ పోస్టుల భర్తీకి సంబంధించి జిల్లాలో 15, 23 తేదీల్లో ఏపీపీఎస్సీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వరనాయుడు సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) ఆధ్వర్యంలో నిర్వహించే పరీక్షలకు సంబంధించి డీఆర్వో సోమవారం తన చాంబర్‌లో పరీక్షల ప్రత్యేకాధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా డీఆర్వో మాట్లాడుతూ జిల్లాలో పరీక్షల నిర్వహణకు ఏడుగురు లైజాన్ ఆఫీసర్లు, ఏడుగురు చీఫ్ సూపరింటెండెట్లను నియమించామన్నారు. పరీక్షలు పక్కాగా జరిగేలా ఏర్పాట్లు చేశామన్నారు. ఈ పరీక్షలు ఉదయం 9-30 గంటల నుంచి 12 వరకు, మధ్యాహ్నం 2-30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతాయన్నారు. లైజాన్ ఆఫీసర్లు, చీఫ్ సూపరింటెండెంట్లు, పోలీసు యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారులు అంజనమ్మ, పద్మప్రియతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



ఏపీపీఎస్సీ పరీక్షల నిర్వహణపై అధికారులకు సూచనలిస్తున్న డీఆర్వో విశ్వేశ్వరనాయుడు

ఫిర్యాదుదారులకు న్యాయం చేయండి

కడప క్రైం, జూలై 14 (ఆంధ్రజ్యోతి): ప్రజాఫిర్యాదుల పరిష్కారవేదికకు వచ్చిన ఫిర్యాదుదారులకు చట్టపరిధిలో న్యాయం చేయాలని ఎస్పీ ఈజీ అశోక్‌కుమార్ పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయంలోని పెన్నార్ పోలీసు కాన్ఫరెన్స్ హాలులో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కారవేదిక కార్యక్రమాన్ని ఎస్పీ నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి విచ్చేసిన ప్రజలతో ఎస్పీ ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలపై అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులకు ఫోను చేసి మాట్లాడారు. సదరు ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో డీటీసీ డీఎస్పీ అబ్దుల్‌కరీం, మహిళా పీఎస్ డీఎస్పీ బాలస్వామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బాధితుల సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఎస్పీ అశోక్‌కుమార్

ల్యాబ్‌లో ధరల పట్టిక ప్రదర్శించాలి

కడప కలెక్టరేట్, జూలై 14(ఆంధ్రజ్యోతి): జిల్లాలో ప్రైవేట్ ల్యాబ్‌లు, ప్రైవేట్ ఆసుపత్రులు, డయాగ్నోస్టిక్ సెంటర్లలో రక్తపరీక్షలకు సంబంధించిన ధరల పట్టికలను ప్రదర్శించాలని లేకపోతే చర్యలు తప్పవని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ నాగరాజు సోమవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. రక్తపరీక్షలు, ఇతర వైద్య సేవలకు సంబంధించిన ఫీజుల గురించి అర్థమయ్యే విధంగా తెలియజేసేలా తెలుగు, ఇంగ్లీష్‌లో బోర్డులు ఏర్పాటుచేయాలని సూచించారు. ధరల పట్టికలో చూపించిన ధరల కంటే అధికంగా ఫీజులు వసూళ్లు చేసినట్టు ఫిర్యాదులు వస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. రోగుల వైద్య పరీక్షలకు సంబంధించిన రసీదులు తప్పనిసరిగా ఇవ్వాలని సూచించారు.

బాడీ బిల్డింగ్ విజేత విక్రమ్



కడప స్పోర్ట్స్, జూలై 14 (ఆంధ్రజ్యోతి): కడపలోని శ్రీసాయి శ్రీనివాస గార్డెన్‌లో సోమవారం జరిగిన రాష్ట్ర స్థాయి ఓపెన్ బాడీ బిల్డింగ్ పోటీల్లో విశాఖపట్టణానికి చెందిన విక్రమ్ చాంపియన్‌గా నిలిచారు. అలాగే రన్నర్‌గా తణుకుకు చెందిన నాగేంద్ర నిలిచారు. కడప, ప్రకాశం జిల్లాల బాడీబిల్డర్స్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలకు 185 మంది బాడీబిల్డర్లు హాజరయ్యారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కమలాపురం మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథరెడ్డి, మాజీ ఉప ముఖ్యమంత్రి అంజద్‌బాషా, కడప మేయర్ సురేశ్‌బాబు హాజరై పోటీలను ప్రారంభించి మాట్లాడారు.

సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

- ఇన్‌చార్జి కలెక్టర్ అదితిసింగ్

కడప కలెక్టరేట్, జూలై 14 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలో అర్జీలు సమర్పించే బాధితుల సమస్యలను సంబంధిత అధికారులు సత్వరమే పరిష్కరించాలని జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ అదితిసింగ్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సభాభవనంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమం జరిగింది. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితులు తమ సమస్యల పరిష్కారం కోరుతూ అర్జీలను ఇన్‌చార్జి కలెక్టర్‌కు అందజేశారు. ఆమె వారి విన్నపాలను సావధానంగా వింటూ అర్జీలను పరిశీలించారు. అక్కడికక్కడే అధికారులను అడిగి తెలుసుకుంటూ తదుపరి చర్యలకై సంబంధిత అధికారులకు సిఫార్సు చేశారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు ఫిర్యాదు దారుల సమస్యలకు సంబంధించి క్షేత్రస్థాయికి వెళ్లి విచారణ చే పట్టాలన్నారు. అర్జీదారుడు సంతృప్తి చెందేలా పరిష్కారం ఉండాలన్నారు. ఈ సందర్భంగా నగరంలోని ఇందిరా నగర్‌కు చెందిన గౌతమి తన ఇద్దరు పిల్లలు కేంద్రీయ విద్యాలయంలో చదువుకుంటున్నారని, తల్లికి వందనం నగదు జమకాలేదని అర్జీ ఇచ్చారు. తమ ఇంటి ముందు మురుగు నీరు పోయేందుకు డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేదని ప్రొద్దుటూరు మున్సిపాలిటీ కల్లూరు గ్రామానికి చెందిన జయరాజు ఫిర్యాదు చేశారు. కొండాపురం మండలం ఏటూరు గ్రామానికి చెందిన దీపిక తన బిడ్డకు ఇప్పట్లలోని డాక్టర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 6వతరగతి ప్రవేశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో విశ్వేశ్వర నాయుడు, డీఆర్డీఏ పీడీ రాజ్యలక్ష్మి, ఎస్డీసీ వెంకటపతి, మెప్మా పీడీ కిరణ్‌కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



అర్జీలను పరిశీలిస్తున్న ఇన్‌చార్జి కలెక్టర్ అదితిసింగ్

ఉసూరుమనిపించిన నైరుతి



పీటీఎం మండలం కందుకూరు వద్ద దుక్కులు దున్ని బీళ్లుగా వదిలేసిన చేను

- వేరుశనగ సాగుకు ముగిసిన అదును
- మూడేళ్లతో పోలిస్తే అతి తక్కువ వర్షపాతం
- గృహోపయోగానికే సబ్సిడీ విత్తనం

నైరుతి రుతుపవనాలు ఈ ఏడాది ముందుగానే రాష్ట్రాన్ని తాకనున్నాయి. జూన్ మొదటి వారంలోనే వర్షాలు విస్తారంగా కురుస్తాయన్న వాతావరణ శాఖ ప్రకటనలతో రైతులు గంపెడాశలు పెట్టుకున్నారు. ప్రభుత్వం కూడా సబ్సిడీపై విత్తనాలను పంపిణీ చేసింది. గత మూడేళ్లతో పోలిస్తే ఈ ఏడాది ఖరీఫ్‌లో అతి తక్కువ వర్షపాతం నమోదైంది. రైతులు చేసేది లేక సబ్సిడీ ధరలతో కొనుగోలు చేసిన విత్తనాలను చట్నీలకు వాడుకుంటున్నారు

మదనపల్లె టౌన్, జూలై 14 (ఆంధ్రజ్యోతి): ఖరీఫ్ సీజన్ ప్రారంభమయ్యే మే నెల నుంచి కురిసే వర్షాలపైనే జిల్లాలో వేరుశనగ పంట సాగు ఆధారపడి ఉంటుంది. మే, జూన్ నెలల్లో కురిసే వర్షానికి రైతులు దుక్కులు దున్ని, వేరుశనగ విత్తనాలు ఒబ్బిడి చేసుకుని, పొలంలో విత్తుతారు. మూడు నెలల కాలంలో కురిసే వర్షాలకు అనుగుణంగా, వేరుశనగ పంట రైతు చేతికి వస్తుంది. గత మూడేళ్లుగా నైరుతి రుతుపవనాలు వేరుశనగ సాగుకు అనుకూలించలేదు. ఈ ఏడాది మే నెలలో కూడా అంతంత మాత్రంగానే వర్షాలు కురిసాయి. దీంతో రైతులు పొలాలను సిద్ధం చేసుకున్నారే గానీ, పదును కాక బీళ్లుగా వదిలేశారు. ఈ కింది గణాంకాలు చూస్తే ఈ ఏడాది వర్షపాతం ఎంత తక్కువగా నమోదు అయ్యిందో గమనించవచ్చు.

తగ్గిన సాగు విస్తీర్ణం

అన్నమయ్య జిల్లాలో ఈ ఖరీఫ్ సీజన్‌లో వేరుశనగ సాధారణ సాగు విస్తీర్ణం 36 వేల ఎకరాలు కాగా, ప్రభుత్వం 35 వేల క్వింటాళ్ల వేరుశనగ విత్తన కాయలను సబ్సిడీపై పంపిణీ చేసింది. ఈ కాయల నుంచి ఒలిచి విత్తేందుకు సిద్ధం చేసుకున్నారు. జిల్లాలో వేరుశనగ ఎక్కువగా సాగయ్యే పీటీఎం, పెద్దమండ్యం మండలాలతో పాటు మదనపల్లె, పీలేరు, వాల్మీకిపురం, రాయచోటి వ్యవసాయ డివిజన్లలో అతి తక్కువగా వర్షాలు పడ్డాయి. గత రెండేళ్లతో పోలిస్తే 150 శాతం లోటు వర్షపాతం నమోదైంది. దీంతో అక్కడక్కడ తప్ప ఈ డివిజన్‌లో కూడా రైతులు వేరుశనగ విత్తలేకపోయారు. జిల్లా మొత్తం మీద కేవలం 4,600 ఎకరాల్లో మాత్రమే వేరుశనగ సాగైంది.



సాగుకు సిద్ధం చేసుకున్న విత్తనాలు

నేటితో ముగిసిన అదును

వ్యవసాయశాఖ క్యాలెండర్ ప్రకారం నైరుతి రుతుపవనాలు ప్రవేశించే జూన్ నెల నుంచి జూలై 15వ తేదీ వరకు వేరుశనగ విత్తనాలు విత్తేందుకు జిల్లాలోని వాతావరణం అనుకూలిస్తుంది. జూలై 15 తరువా త విత్తితే ఆశించిన మేర దిగుబడి రాదు. కొంత మంది రైతులు ఆగస్టు మొదటి వారం వరకు వర్షాలు కురుస్తాయేమో అన్న ఆశతో వున్నా, అనుకున్న మేర దిగుబడి రాదని వ్యవసాయ శాస్త్రవేత్తలు అంటున్నారు.

చట్నీలకు, నూనెకు సబ్సిడీ విత్తనాలు

ఈ ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం సబ్సిడీతో 35 వేల క్వింటాళ్ల వేరుశనగ విత్తన కాయలను పంపిణీ చేయగా. ఇందులో సుమారు 4వేల క్వింటాళ్లు మాత్రమే విత్తనానికి నోచుకున్నాయి. మిగిలిన కాయల న్నీ రైతుల ఇళ్లలో నిలిచిపోయాయి. సీజన్ ముగియడంతో చాలా మంది రైతులు సబ్సిడీ విత్తనాలను వ్యాపారులకు విక్రయిం చేస్తుండగా, కొందరు ఇళ్లలో వంటకాలకు, చట్నీలకు వాడుకుంటున్నారు. మరికొందరు వేరుశనగ నూనె ఆడించుకుని భద్రపరుచుకుంటున్నారు.

ఉలవల సాగే దిక్కు..

వేరుశనగ సాగు లేకపోవడంతో ఈ సారి మెట్ట రైతులకు ఉలవల సాగే దిక్కయింది. ఆగస్టు, సెప్టెంబరు, అక్టోబరు నెలలు ఉలవల సాగుకు అనుకూలంగా ఉంటుంది. దీంతో రైతులు వ్యవసాయ శాఖ అందించే ఉలవల విత్తనాల కోసం ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా అవసరమ య్యే విత్తనాలపై జిల్లా వ్యవసాయశాఖ అధికారికి ప్రతిపాదనలు పంపుతున్నారు.

సంవత్సరం	నెల	సాధారణ వర్షపాతం (మి.మీ)	నమోదైన వర్షపాతం (మి.మీ)	తేడా
2023-24	జూన్	75.1	44.4	- 40.9
	జూలై	90.5	58.4	- 35.5
	ఆగస్టు	99.8	31.1	- 68.8
	సెప్టెంబరు	11,7	165,4	+ 44.2
2024-25	జూన్	75.1	155.6	+107.2
	జూలై	90.5	48.8	- 46.1
	ఆగస్టు	99.8	101.7	+ 1.9
	సెప్టెంబరు	114.7	61.3	- 46.6
2025-26	జూన్	75.1	26.6	- 64.6
	జూలై	37.5	3.7	- 90.2

ప్రజల సమస్యలను బాధ్యతగా పరిష్కరించాలి

- జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్



వినతులు స్వీకరిస్తున్న జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్

రాయచోటి (కలెక్టరేట్), జూలై 14 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే ప్రజల సమస్యలను బాధ్యతగా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని పీజీఆర్‌ఎస్ హాలులో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన ప్రజల సమస్యలను అత్యంత ప్రాధాన్యతతో బాధ్యతగా పరిష్కరించాలన్నారు. వాల్మీకిపురం మండలానికి చెందిన అంజప్ప తన కుడికాలును అనారోగ్య కారణాల రీత్యా పూర్తిగా తీసివేశారని, తనకు ద్విచక్రవాహనాన్ని ఇప్పించాలని కోరారు. నందలూరు మండలానికి చెందిన సాంబశివనాయుడు తన కూతురికి వివాహమైందని, అందువల్ల తన కూతురిని తన హౌస్‌హోల్డ్ మ్యాపింగ్ నుంచి వేరు చేయాలని విన్నవించుకున్నారు. రాయచోటిలో నివసిస్తున్న చాంద్‌బాషా తనకు 75 సంవత్సరాల వయస్సు అని, ఎటువంటి పనిచేయలేని పరిస్థితిలో ఉన్నానని, తనకు వృద్ధాప్య పింఛన్ ఇప్పించాలని వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో డీఆర్‌వో మధుసూదన్‌రావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అన్నమయ్య జిల్లాలో 8 సింగిల్ విండోలకు త్రీమెన్ కమిటీలు

కలికిరి/ కడప రూరల్, జూలై 14 (ఆంధ్రజ్యోతి): అన్నమయ్య జిల్లాలో 8 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు (ప్యాక్స్) ముగ్గురు పాలకవర్గ సభ్యులతో కూడిన త్రీమెన్ కమిటీలను నియమిస్తూ ప్రభుత్వం సోమవారం ఆదేశాలు జారీ చేసింది. అనంతపల్లె సొసైటీకి చైర్మన్‌గా ఎ.కొండయ్య, సభ్యుడుగా ఎం.గురుభాస్కర్ రెడ్డి, టి.మధుసూదన రెడ్డిలను నియమించారు. పొందలూరు చైర్మన్‌గా సి.వెంకటేశు, సభ్యులుగా టి.పెంచలయ్య, ఆర్.గంగాధరమ్మ, అనంతసముద్రం సొసైటీకి చైర్మన్‌గా ఎం.మల్లికార్జు, సభ్యులుగా ఆకేపాటి పెద్దా రెడ్డి, మేకల పట్టాభి, అనంతయ్యగారిపల్లె సొసైటీకి చైర్మన్‌గా నాగా లక్ష్మీకర్ రెడ్డి, సభ్యులుగా వై.నారాయణ, మల్లు శ్రీనివాసులు రెడ్డి, గాలివీడు సింగిల్ విండోకు చైర్మన్‌గా వి.శ్రీనివాసులు రెడ్డి, సభ్యులుగా పసుపుల శేఖర్ రెడ్డి, కొర్రు రామప్ప నాయుడు, సంబేపల్లె సొసైటీకి చైర్మన్‌గా వంగిమళ్ళ శివప్రసాద్ రెడ్డి, సభ్యులుగా కె.సుబ్బరాజు, పూజల రాధ, చిన్నమండెం సొసైటీకి చైర్మన్‌గా కోహూరి శివయ్య నాయుడు, సభ్యులుగా దేవరింటి నాగేశ్వర, పడమటికోన గంగి రెడ్డి, లక్కిరెడ్డిపల్లె సింగిల్ విండోకు చైర్మన్‌గా వీరబల్లి లక్ష్మీ రాజు, సభ్యులుగా చింతమాని రామసుబ్బయ్య, సిబ్యాల వెంకట్రమణను నియమిస్తూ సహకార శాఖ ఎక్స్ అఫిషియో ప్రత్యేక ముఖ్య కార్యదర్శి బి. రాజశేఖర్ సోమవారం ఆదేశాలు జారీ చేశారు.

కడప జిల్లాలో నాలుగు సింగిల్ విండోలకు..

కడప జిల్లాలో నాలుగు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (ప్యాక్స్)కు ముగ్గురు పాలకవర్గ సభ్యులతో కూడిన త్రీమెన్ కమిటీలను నియమిస్తూ ప్రభుత్వం సోమవారం ఆదేశాలు జారీ చేసింది. లింగాపురం సొసైటీకి చైర్మన్‌గా సిద్దారెడ్డి నాగముని రెడ్డి, సభ్యులుగా డి.రామకృష్ణ, పసుపుల లక్ష్మినారాయణమ్మ, వద్దిరాల సొసైటీకి చైర్మన్‌గా ఎ.కొండయ్య, సభ్యులుగా మందాడి గురుభాస్కర్ రెడ్డి, టంగుటూరు మధుసూదన రెడ్డిని నియమించారు. అదే విధంగా కె.అగ్రహారం సొసైటీకి చైర్మన్‌గా జి.ఆర్.హరినాథ రెడ్డి, సభ్యులుగా జంపన ఓబుల్ రెడ్డి, సీహెచ్ నాగేశ్వరుడు, దువ్వూరు సొసైటీకి చైర్మన్‌గా పోలు రామమోహన్ రెడ్డి, సభ్యులుగా ఎం.వెంకటేశ్వర రెడ్డి, బి.శివశంకర్‌లను నియమిస్తూ సహకార శాఖ ఎక్స్ అఫిషియో ప్రత్యేక ముఖ్య కార్యదర్శి బి.రాజశేఖర్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు.

పిచ్చికుక్కల వీరంగం.. పలువురికి గాయాలు



పిచ్చికుక్క దాడిలో గాయపడిన నందకిశోర్

సిద్దవటం, జూలై 14 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలో నాలుగు రోజులుగా పిచ్చికుక్కలు వీరంగం చేస్తుండడంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. దిగువపేట బేల్దారి వీధికి చెందిన ఫాతిమా(5), గాంధీవీధికి చెందిన కోటపాటి నందకిషోర్(6), పాల్లెం వసంత, గుర్రయ్య మరికొందరిపై పిచ్చి కుక్క దాడి చేయడంతో స్థానిక ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చికిత్స చేయించు కుంటున్నారు. ఈ విషయంపై కమ్యూనిటీ హెల్త్‌సెంటర్ వైద్యాధికారి డాక్టర్ మురళిని వివరణ కోరగా పిచ్చికుక్క కాటుకు గురైన ఐదుగురికి చికిత్స చేసి, తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేశామని వివరించారు.

గంజాయి కేసులో ఒకరి అరెస్ట్



నిందితుడు హేమవర్ధన్

సిద్దవటం, జూలై 14 (ఆంధ్రజ్యోతి) : గంజాయి విక్రయిస్తూ జూలై 5న పట్టుబడ్డ కడప నగరానికి చెందిన రెడ్డి సురేష్ విచారణలో మరి కొంత మంది పేర్లు చెప్పడంతో సిద్దవటం ఎస్ఐ మహమ్మద్‌రఫీ ఆధ్వర్యంలో పోలీసులు పలు గ్రామాల్లో విస్తృతంగా తనిఖీలు, చేశారు సిద్దవటం మండలం మాధవరం, పార్వతీపురం గ్రామాల్లోని శీతలగంగమ్మ గుడి ఆలయం సమీపంలో ఆదివారం కడప నగరం ఎన్జీవో కాలనీకి చెందిన హేమవర్ధన్ అలియాస్ హేము అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. వైద్య పరీక్షల అనంతరం సోమవారం అతనిని సిద్దవటం కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించామని ఎస్ఐ తెలిపారు.


వరకట్నం వేధింపుల కేసు నమోదు

సుండుపల్లె, జూలై14(ఆంధ్రజ్యోతి): వరకట్నం వేధింపులపై కేసు నమోదు చేసినట్లు సోమవారం ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. వరకట్నం తీసుకురావాలని తన భర్త మరికొందరు వేధిస్తున్నారని రాయవరానికి చెందిన జనత్‌ఉన్నీసా ఫిర్యాదు చేయడతో రాయచోటికి చెందిన సయ్యద్ అజ్మత్‌తోపాటు మరో ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఐదేళ్ల క్రితం జనత్‌ఉన్నీసాకు, సయ్యద్ అజ్మత్‌కు వివాహమైంది. ఈ మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఇరువర్గాల ఘర్షణ.. కేసు నమోదు

సుండుపల్లె, జూలై 14(ఆంధ్రజ్యోతి): నీటి విషయంలో జరిగిన గొడవకు సంబంధించి ఆరుగురిపై సోమవారం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. మండలంలోని చిన్నగొల్లపల్లి గ్రామ పంచాయతీ జంగంపల్లికి చెందిన వీరనాగయ్య ఫిర్యాదు మేరకు రవి, రమణ, భద్రయ్యపైన, రవి ఫిర్యాదు మేరకు వీరనాగయ్య, హనుమంతు, ఓ మహిళపై కేసు నమోదు చేశామన్నారు.

భర్త మోసం చేశాడని మహిళ ఆందోళన



మాట్లాడుతున్న ధనలక్ష్మి

బి.కొత్తకోట, జూలై 14 (ఆంధ్రజ్యోతి): భర్త మోసం చేశాడు. అత్తింటి వారు ఆదుకోలేదు.. పోలీసులకు చెప్పినా పట్టించుకోలేదు.. నేనూ నాబిడ్డలు ఏమై పోవాలంటూ ఓ వివాహిత రోడ్డెక్కింది. వివరాలు ఇలా ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లాకు చెందిన ధనలక్ష్మి బి.కొత్తకోట పట్టణానికి చెందిన శివ నాగేంద్రను నాలుగేళ్ల క్రితం వివాహం చేసుకుంది. వీరికి ఇద్దరు పిల్లలున్నారు. ఈ మధ్య కాలంలో అతను ధనలక్ష్మిని నిర్లక్ష్యం చేస్తుండడంతో భర్త తల్లి సరస్వతిని పలుమార్లు ప్రశ్నించింది. సరైన సమాధానం రాకపోవడంతో బి.కొత్తకోట పోలీసులు, మదనపల్లె డీఎస్పీకి ఫిర్యాదు చేసింది. ఫలితం లేకపోవడం తో సోమవారం బి.కొత్తకోటలోని బైపాస్ రోడ్డుపై బైఠాయించింది. విషయం తెలుసుకున్న సీఐ జీవన్ గంగనాథ్‌బాబు అక్కడికి చేరుకుని ధనలక్ష్మితో మాట్లాడారు. చుట్టు పక్కల నివాసమున్న జనం పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. ఇంతకాలంగా మొరపెట్టుకున్నా తనకు, తన బిడ్డలకు న్యాయం చేయలేదని అందుకే రోడ్డు ఎక్కానని తెలిపింది. తనకు అన్యాయం చేసిన భర్త శివనాగేంద్ర, అతనికి సహకరిస్తున్న తల్లి సరస్వతిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. సుమారు రెండు గంటల పాటు ఈ నిరసన కార్యక్రమం కొనసాగింది. చివరకు చుట్టు పక్కల ఉన్న ప్రజలు, పోలీసులు న్యాయం చేస్తామంటూ స్టేషన్‌కు తీసుకెళ్లి ఫిర్యాదు తీసుకున్నారు. మహిళకు న్యాయం చేస్తామని సీఐ తెలిపారు.

పేదలకు చేయూతకే పీ4

- బంగారు కుటుంబాలతో మార్గదర్శకులను జత చేయాలి
- కలెక్టర్ శ్రీధర్ చామకూరి, ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీధర్, చిత్రంలో ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ రెడ్డి, తదితరులు

కలికిరి, జూలై 14 (ఆంధ్రజ్యోతి): పేదలకు చేయూత ఇచ్చి వారు సంపన్నుల జాబితా లోకి రావడానికే సీఎం చంద్రబాబునాయుడు పీ4 కార్యక్రమాన్ని ప్రారంభించారని కలెక్టర్ చామకూరి శ్రీధర్, ఎమ్మెల్యే నల్లారి కిశోర్ కుమార్‌రెడ్డి తెలిపారు. సోమవారం కలికిరిలో పీలేరు నియోజకవర్గంలోని ఆరు మండలాలకు చెందిన మండల, గ్రామ స్థాయి అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులతో జరిగిన విస్తృత స్థాయి సమావేశంలో వారు మాట్లాడుతూ ఇప్పటికే నియోజకవర్గంలో 11 వేల పేదల కుటుంబాలను గుర్తించినట్లు చెప్పారు. ఈ బంగారు కుటుంబాలకు అండ గా నిలబడి ఆసరా కల్పించేందుకు మార్గదర్శులు ముందుకు రావాలని కోరారు. మార్గదర్శులను గుర్తించి వారికి కొన్ని బంగారు కుటుంబాలను అప్పగించి సమన్వయపరచడానికి అధికారులు కృషి చేయాల్సి ఉంటుందని చెప్పారు. మనమేమీ వారికి మన ఆస్తులు ఇవ్వాల్సిన పనిలేదు.. గుర్తించిన బంగారు కుటుంబాలను సరైన మార్గదర్శులకు అప్పగిస్తే చాలని సూచించారు. అనంతరం మార్గదర్శులు కూడా ఆ కుటుంబాలకు చేదోడువాదోడుగా ఉంటూ వారు అభివృద్ధి చెందేందుకు అవకాశం ఉన్న రంగాల వైపు వారిని ప్రోత్సహించాల్సి ఉంటుందన్నారు. తాను మళ్లీ మండల స్థాయి సమావేశాలు నిర్వహించి పీ4 పైన పురోగతి గురించి సమీక్షిస్తానని కలెక్టర్ తెలిపారు. కార్యాలయాలకు వచ్చే ప్రజల పట్ల ఉద్యోగులు, అధికారులు గౌరవప్రదంగా వ్యవహరించాలని ఎమ్మెల్యే తెలిపారు. పీఎం సూర్యఘర్ ద్వారా సోలార్ విద్యుదుత్పత్తికి ప్రజలంతా ముందుకు రావాలని ఎమ్మెల్యే కోరారు. నియోజకవర్గం ప్రత్యేక అధికారి, డీఆర్‌డీఏ పీడీ సత్యనారాయణ మాట్లాడుతూ పీలేరు ప్రాంతంలో టమోటా, మామిడి పండ్ల ఉత్పత్తి ఎక్కువగా ఉన్నందున ఇక్కడ పల్ప్ ఫ్యాక్టరీలు ఏర్పాటు చేసేందుకు ప్రయత్నించాలని కోరారు. అదేవిధంగా పాడి పరిశ్రమ ప్రధాన జీవనాధారంగా ఉందని, డెయిరీల ఏర్పాటును ప్రోత్సహిస్తే సత్ఫలితాలుంటాయన్నారు. పీలే రు ఎస్పీడీసీఎల్ ఈఈ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ సోలార్ విద్యుత్తుకు పరికరాలు ఏర్పాటు చేసుకుంటే రూ.78 వేల వరకూ సబ్సిడీ లభిస్తుందని, విద్యుత్ బిల్లులు చెల్లించాల్సిన అవసరం ఉండదని తెలిపారు.

కార్యక్రమంలో అన్ని మండలాలకు చెందిన ఎంపీడీవోలు, తహసీల్దార్లు, సచివాలయ ఉద్యోగు లు, ప్రజాప్రతినిధులు, మండల టీడీపీ అధ్యక్షుడు, అనుబంధ విభాగాల నాయకులు, బూ త్, క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జ్‌లు, సర్పంచులు, ఎంపీటీసీలు, సింగిల్‌విండోల అధ్యక్షులు హాజరయ్యారు.

తొమ్మిదిమంది ఇంజినీర్లపై విచారణకు ఆదేశం

- 'భీమగుండం ఎత్తిపోతల'అక్రమాలపై ప్రభుత్వం చర్యలు

కలికిరి, జూలై 14 (ఆంధ్రజ్యోతి): కడప జలవనరుల శాఖలో గతంలో పనిచేసిన తొమ్మిది మంది ఇంజినీర్లపై విచారణకు ఆదేశిస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. 2022 అక్టోబరు 28న విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు అందజేసిన నివేదికపై ఇంజినీర్ల నుంచి వివరణలు తీసుకున్న అనంతరం పూర్తి సమాచారం కోసం సమగ్ర విచారణకు ఆదేశాలు జారీ చేసింది. కడప జిల్లా పెద్దముడియం మండలంలో కుందూ నదిపై భీమగుండం ఎత్తిపోతల పథకం నిర్మాణం, దానికి ఇతరత్రా జరిగిన ఏర్పాట్లలో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగినట్లు విజిలెన్స్ గుర్తించింది. ఈ అక్రమాలకు తొమ్మిది మంది ఇంజినీర్లను బాధ్యులుగా తేల్చింది. అప్పట్లో దీన్ని పర్యవేక్షించిన హైదరాబాదు డిప్యూటీ చీఫ్ ఇంజినీరు (ఏపీఎస్ఐడీసీ) వై.భాస్కర్ రెడ్డి, ఏపీఎస్ఐడీసీ కడప డివిజన్ ఈఈ కె.ఎస్.డి. గౌడ్ (ప్రస్తుతం రిటైర్డు), కడప ప్రాజెక్టు ఆఫీసు డీఈఈ వి.సుధీర్ కృపానంద్, ఏఈఈఈ కె.కృష్ణ, కడప డివిజన్ క్యూసీ ఏఈఈ ఎ.హరిగోపాల్ (ప్రస్తుతం బనగానపల్లె డీఈఈ), డీఈఈ క్యూసీ డి.దినకర్ బాబు (రిటైర్డు), డీఈఈ క్యూసీ ఎస్.ఇక్బాల్ హుస్సేన్ (ప్రస్తుతం పులివెందుల జీఎన్ఎస్ఎస్ డీఈఈ), కడప క్యూసీ ఈఈ ఎ.ఉమేష్‌కుమార్ (ప్రస్తుతం విశాఖపట్నం ఈఈ), కడప క్యూసీ ఈఈ యు.రాజశేఖర్ (ప్రస్తుతం పులివెందుల పీబీసీ ఈఈ)లను బాధ్యులుగా నిర్ధారించారు. వీరు గతంలో సమర్పించిన సంజాయిషీలు సంతృప్తికరంగా లేకపోవడంతో మరింత లోతుగా విచారణ చేయడానికి కడప (రాయలసీమ రీజియన్) క్వాలిటీ కంట్రోల్ చీఫ్ ఇంజినీరు ఎం.కిరణ్‌కుమార్‌ను విచారణాధికారిగా నియమించారు. అక్రమాలకు సంబంధించిన అభియోగాలకు సంబంధించిన వివరాలు, బాధ్యులు సమర్పించిన సంజాయిషీలన్నింటినీ విచారణాధికారికి పంపుతున్నట్లు పేర్కొంటూ రాష్ట్ర జలవనరుల శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జి.సాయిప్రసాద్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. .

క్వాంటమ్ పెన్షన్ గోల్‌మాల్‌పై విచారణ



విచారణ చేస్తున్న ఎస్ఏవో బ్రహ్మయ్య తదితరులు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

మదనపల్లె, జూలై 14(ఆంధ్రజ్యోతి): విద్యుత్ శాఖలో క్వాంటమ్ పెన్షన్ గోల్‌మాల్ వ్యవహారంపై ఆశాఖ సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్(ఎస్ఏవో) బ్రహ్మయ్య సోమవారం విచారణ చేశారు. ఫ్యామిలీ పెన్షన్‌లో గోల్‌మాల్.. వయసు పెంచి.. పెన్షన్ కాజేసీ.. అనే శీర్షికన శుక్రవారం ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనా నికి స్పందించిన ఉన్నతాధికారులు శుక్రవారమే ఆరా తీశారు. సోమవారం అయిదుగురు సభ్యులతో కూడిన అధికారుల బృందం విచారణ ప్రారంభించింది. మదనపల్లె విద్యుత్ డివిజన్ పరిధిలో సాధారణ, క్వాంటమ్ పెన్షన్‌దారుల జాబితాపై ఆరా తీస్తున్నారు. ఇందులో మొత్తం 493 పెన్షన్‌దారులు ఉండగా, అందులో 292 మంది ఫ్యామిలీ క్వాంట మ్ పెన్షన్‌దారులు ఉన్నట్లు ఎస్ఏవో తెలిపారు. వీరికి ఎప్పటి నుంచి పెన్షన్ ఇస్తున్నారు.. క్వాంటమ్ అమలులోకి వచ్చి రివైజ్ అయిన 2022 నుంచి ఎంతమందికి ఇచ్చారు. పెన్షనర్ల వయస్సు ఎంత? ఎంత పెంచారు? ఎంత ఇచ్చారు. అదనంగా ఇచ్చిన సొమ్ములెంత? అందులో అరియర్స్ తదితర వివరాలపై ఆరా తీస్తున్నారు. అందుకు సంబంధించిన జాబితా, మంజూరు చేసిన ఫైళ్లను స్వాధీనం చేసుకున్నారు. అలాగే విద్యుత్తుశాఖ డివిజన్ కార్యాలయంలోని అడ్మినిస్ట్రేషన్ విభాగం జూనియర్ అకౌంట్ ఆఫీసర్ పి.పార్వతి, జూనియర్ అసిస్టెంట్ గురుప్రసాద్ నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అందుకు సంబంధించిన ఫైళ్లను వారి నుంచి స్వాధీనం చేసుకున్నారు. మొత్తం పెన్షన్‌దారుల వివరాలు, ఫైళ్లను తనిఖీ చేయాల్సివుందని, పూర్తికావడానికి నాలుగురోజులు సమయం పడుతుందని, నివేదికను ఉన్నతాధికారులకు పంపుతామని ఎస్ఏవో బ్రహ్మయ్య వివరించారు. ఇందులో మదనపల్లె, రాయచోటి విద్యుత్తుశాఖ అధికారులు వెంకటేష్, సాయి, రామ్మోహన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యానవన పంటలకు రాయితీ

- జిల్లా ఉద్యానవనశాఖ అధికారి సుభాషిణి

రాయచోటి(కలెక్టరేట్), జూలై14(ఆంధ్రజ్యోతి): అన్నమయ్య జిల్లాలో ఉద్యాన పంటలు సాగు చేసుకునేందుకు రైతులకు రాయితీ కల్పిస్తున్నట్లు జిల్లా ఉద్యానవనశాఖ అధికారి సుభాషిణి ఒక ప్రకటనలో తెలిపారు. పంటల కోత అనంతరం వాటిని గ్రేడింగ్, ప్యాకింగ్ చేసేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని ఆమె తెలిపారు. దీంతో పాటు పండ్లు, పూలు, కూరగాయల పంటలకు బీమా కూడా కల్పిస్తుందని తెలిపారు. నీటి ఎద్దడి తట్టుకునేందుకు వీలుగా వ్యక్తిగత నీటికుంటల ఏర్పాటుకు 50 శాతం రాయితీతోపాటు, సామూహిక నీటికుంటలు తవ్వేందుకు అయ్యే ఖర్చులో 75 శాతం ఇస్తున్నట్లు ఆమె ఒక ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాల కోసం రాయచోటి హార్టికల్చర్ అధికారిని (9703814184) సంప్రదించాల్సిందిగా ఆమె తెలిపారు.

ఐటీఐ దరఖాస్తు గడువు పెంపు

పీలేరురూరల్, జూలై 14 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ (ప్రభుత్వ ఐటీఐ)లో ప్రవేశానికి దరఖాస్తు గడువు ఈ నెల 20వ తేదీ వరకు పెంచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె.బాలమురళీప్రసాద్ తెలిపారు. సోమవారం ఆయన పీలేరులో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రెండవ విడత ప్రవేశం కోసం దరఖాస్తు గడువు పెంచినట్లు చెప్పారు. ఈ నెల 20న సాయంత్రం లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, 22 లోపు సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ఉంటుందన్నారు. అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు.

పంచాయతీ కార్యదర్శుల సంఘం కార్యవర్గం ఎన్నిక



శ్వేత



మనోహర్

పెద్దతిప్పసముద్రం, జూలై 14 (ఆంధ్రజ్యోతి): పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా శ్వేత, మనోహర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో పంచాయతీ కార్యదర్శులు కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా మండలంలోని నవాబుకోట గ్రామపంచాయతీ కార్యదర్శి శ్వేతను, ఉపాధ్యక్షుడిగా కందుకూరు గ్రామ పంచాయతీ కార్యదర్శిగా ఉన్న జి.మనోహర్‌ను ఎన్నుకున్నారు.

మంత్రిపై అభ్యంతరకర పోస్టు పెట్టిన వ్యక్తి అరెస్టు



నిందితుడిని చూపుతున్న సీఐ

రాయచోటిటౌన్, జూలై 14 (ఆంధ్ర జ్యోతి): రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిపై అభ్యంతరకర పోస్టు పెట్టిన హైదరాబాద్‌కు చెందిన ఎరమాల అన్వేష్ రెడ్డి అనే వ్యక్తిని అరెస్టు చేసినట్లు రాయచోటి అర్బన్ సీఐ వెంకటాచలపతి తెలిపారు. ఈ నెల 12న ఫేస్ బుక్‌లో రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖా మంత్రి మం డిపల్లి రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడిన వీడియోపై అభ్యంతరకర పోస్టు పెట్టిన అన్వేష్‌రెడ్డిపై మంత్రి పీఏ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సోమవారం ఆయన్ను అరెస్టు చేసి రాయచోటి అడిషనల్ జూనియర్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో హాజరుపెట్టగా రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు. ఎవరైనా సోషల్ మీడియాలో అభ్యంతరకరమైన పోస్టులు పెడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

కర్నూలును కట్టడి చేసిన కడప బౌలర్లు

అనంతపురం క్లాక్‌టవర్, జూలై 14(ఆంధ్రజ్యోతి): అనంతపురంలోని అనంత క్రీడాగ్రామంలో సోమవారం నాలుగో రౌండ్ మల్టీ డే క్రికెట్ పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అనంతపూర్ క్రికెట్ గ్రౌండ్‌లో కర్నూలు-కడప జట్ల మధ్య పోటీ కొనసాగుతోంది. కర్నూలు మొదటి ఇన్నింగ్స్‌లో 59.4 ఓవర్లలో 210 పరుగులకు ఆలౌటైంది. తౌఫీక్ హుస్సేన్ (49), మురళి (40), ఇస్మాయిల్ (44), అంజనేయులు (31) ఫర్వాలేదని పించారు. కడప బౌలర్లు పఠాన్‌షరీఫ్ 4, అరీఫ్‌బాషా 3 వికెట్లు పడగొట్టారు. అనంతరం మొదటి ఇన్నింగ్స్ ప్రారంభించిన కడప 23 ఓవర్లలో వికెట్ నష్టానికి 117 పరుగులు చేసింది. వంశీకృష్ణ అజేయ హాఫ్ సెంచరీ (77)తో కొనసాగుతున్నాడు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య



పెద్దపాపిరెడ్డి మృతదేహం

మైలవరం, జూలై 14 (ఆంధ్రజ్యోతి): అప్పుల బాధ, అనారోగ్య సమస్యల కారణంగా దన్నవాడ గ్రామానికి చెందిన పులిచెర్ల పెద్దపాపిరెడ్డి (49) విష ద్రావణం తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్ఐ శ్యాంసుందరొరెడ్డి తెలిపారు. పెద్దపాపిరెడ్డికి వ్యవసాయంలో పంట దిగుబడి సక్రమంగా రాక అప్పులు ఎక్కువ కావడం, అనారోగ్య సమస్యలు పీడిస్తుండడంతో జమ్మలమడుగు-తాడిపత్రి బైపాస్‌రోడ్డు పక్కన ముళ్లపొదల వద్ద ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ఘటనపై ఆరా తీశారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జమ్మలమడుగు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. కాగా, పాపిరెడ్డి కొన్ని నెలలుగా జమ్మలమడుగులో నివాసం ఉంటున్నారు. మృతుని కుమారుడు మునిరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఎర్రచందనం స్మగ్లర్ అరెస్టు



వివరాలు వెల్లడిస్తున్న డిప్యూటి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్

ప్రొద్దుటూరు, జూలై 14 (ఆంధ్రజ్యోతి): మైదుకూరు - బద్వేలు రోడ్డులోని జీవీ సత్రం వద్ద ప్రొద్దుటూరు ఫారెస్టు రేంజ్ అధికారులు ఎర్రచందనం స్మగ్లర్‌ను అరెస్టు చేశారు. సోమవారం మైదుకూరు - బద్వేలు రహదారిలో జీవీ సత్రం వద్ద వాహనాలు తనిఖీ చేపట్టగా.. ఒక వాహనంలో అనుమానస్పదంగా ఉన్న ఇద్దరు వ్యక్తులు పారిపోతుండగా వారిని



గాయపడిన ఎర్రచందనం స్మగ్లర్

వెంబడించగా ఒకరు పారిపోగా.. మరోవ్యక్తి కాలుకు గాయమై పట్టుబడ్డాడు. అతన్ని ప్రొద్దుటూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా కాలుకు ఫ్యాక్చర్ అయినట్లు వైద్యులు వెల్లడించారు. ఇందుకు సంబంధించి ప్రొద్దుటూరు ఫారెస్టు డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ లక్ష్మీకు మారి మాట్లాడుతూ పట్టుపడ్డ వ్యక్తి వనిపెంటకు చెందిన పాత ఎర్ర చందనం స్మగ్లర్ నాగేంద్ర అని.. అతనిపై ప్రొద్దుటూరు రేంజ్ పరిధిలో పలు కేసులు ఉన్నాయన్నారు. అతను తాడిపత్రికి చెందిన పవన్‌కుమార్‌రెడ్డితో కలసి మల్లేపల్లె ఏరియాలో వున్న ఎర్రచందనం దుంగలను తీసుకువెళ్లడానికి వచ్చారని తెలిపారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి



కడప క్రైం, జూలై 14 (ఆంధ్రజ్యోతి) : కడప నగరం రెండో గాంధీ బొమ్మ వద్ద సోమవారం గుర్తు తెలియని వ్యక్తికి ఫిట్స్ రావడంతో కింద పడిపోయినట్లు వన్ టౌన్ సీఐ రామక్రిష్ణ తెలిపారు. అతన్ని చికిత్స నిమిత్తం 108 వాహనంలో రిమ్స్‌కు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. అతనికి 62 సంవత్సరాల వయసు ఉంటుందని, ఇతర వివరాలకు 9121100510, 9121100511 నెంబర్లకు ఫోను చేసి తెలుసుకోవాలని కోరారు. మృతదేహాన్ని రిమ్స్ మార్చురీకి తరలించి, కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

తల్లి బిడ్డలు అదృశ్యం




అదృశ్యం అయిన యమున, పిల్లలు

కడప క్రైం జులై 14 (ఆంధ్రజ్యోతి): కడప నగరం ఎన్‌జీఓ కాలనీలోని వేంకటేశ్వరస్వామి దేవాలయం పక్కన నివాసం ఉంటున్న పోకూరు యమున (30) తన ఇద్దరి బిడ్డలతో కలిసి అదృశ్యం అయినట్లు చిన్నచౌక్ ఎస్ఐ రాజరాజేశ్వరరెడ్డి తెలిపారు. ఆయన వివరాల మేరకు... యమున భర్త పోకూరు సురేష్ కుమార్, పిల్లలు సిందూరి, కుసుమాంజలితో గత నెల 23న ఇంట్లో పడుకొని నిద్రపోయారు. 24వ తేదీ ఉదయం యమున ఇద్దరు పిల్లలను తీసుకొని అదృశ్యం అయినట్లు తెలిపారు. బంధువులు ఇళ్లలో వెతికినప్పటికీ ఆమె ఆచూకి తెలియకపోవడంతో భర్త సురేష్‌కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు తెలిపారు. అదృశ్యం అయిన వారు ఎక్కడైనా కనిపిస్తే 9121100520, 9121100521, 9121100522 ఫోన్లకు సమాచారం ఇవ్వాలని కోరారు.

ఎరువుల ధరలు తగ్గించాలి

- అదాని స్మార్ట్ మీటర్లు వద్దు : తులసిరెడ్డి

వేంపల్లె, జూలై 14 (ఆంధ్రజ్యోతి): కేంద్రంలోని మోదీ ప్రభుత్వం రసాయన ఎరువుల ధరలు అమాంతంగా పెంచడం అన్యాయం, దుర్మార్గమని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికారి ప్రతినిధి తులసిరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో ధ్వజమెత్తారు. 50 కేజీల పొటాష్‌పై రూ.265, 10:26:26 బస్తాపై రూ.330, 12:32:16 బస్తాపై రూ.250 పెరిగాయని పేర్కొన్నారు. ఒకవైపు వర్షాలు పడక, గిట్టుబాటు ధర లభించక, అన్నదాత సుఖీభవ పథకం అమలు కాక రైతులు లబోదిబోమంటున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో పెంచిన రసాయన ఎరువుల ధరలు వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే విద్యుత్‌స్మార్ట్ మీటర్ల విషయంలో చంద్రబాబు ప్రభుత్వం రెండు నాల్కల ధోరణి ప్రదర్శించడం శోచనీయమని పేర్కొన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అదానీ విద్యుత్ స్మార్ట్ మీటర్లను జగన్ ప్రభుత్వం బిగిస్తే అడ్డుకోండి, పగులగొట్టండి అని టీడీపీ, జనసేన నాయకులు ప్రజలకు చెప్పారని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చాక చంద్రబాబు ప్రభుత్వమే స్మార్ట్ మీటర్లు బిగించడం గర్హనీయమని తెలిపారు.




సర్వే నెంబరు 17లో ధ్వంసమైన చెక్‌డ్యామ్, సర్వే నెంబరు 628లో ఆక్రమణకు గురైన చెక్‌డ్యామ్

చెక్ డ్యాములను వదలని అక్రమార్కులు

- ధ్వసం చేసి వైసీపీ నేతల ఆక్రమణ
- తుమ్మలూరు రెవెన్యూ గ్రామ పరిధిలో ఈ తతంగం

పెండ్లిమర్రి, జూలై 14 (ఆంధ్రజ్యోతి): నీటి ఎద్దడి నివారణకు ప్రతి వర్షపు నీటి బొట్టును ఒడిసి పట్టి సస్యశ్యామలం చేసేందుకు వాగులు, వంకల ద్వారా ప్రవహించే నీటికి అడ్డుకట్ట వేసి వృథాకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వాలు నీరుచెట్టు, జలయజ్ఞం లాంటి కార్యక్రమాల ద్వారా చెక్‌డ్యాములను నిర్మించారు. ఈ చెక్‌డ్యాముల ఏర్పాటు వల్ల భూగర్భ జలాల నీటిమట్టం పెరగడంతో పాటు గ్రామీణ ప్రాంతాలలో నీటి లభ్యత పెరుగుతుంది. తెలుగుదేశం ప్రభుత్వం నీరుచెట్టు ద్వారా భూగర్భ జలాలను పెంచేందుకు అనేక కార్యక్రమాలను చేపట్టింది. వాగులు, వంకల్లో పూడిక తీత పనులు, కందకాల ఏర్పాటు, ట్రెంచ్‌లు, చెక్‌డ్యాములు నిర్మించింది. అయితే కబ్జాకు కాదేది అనర్హం అన్నట్లు ఎంతో గొప్ప ఆశయంతో ఏర్పాటు చేసిన చెక్‌డ్యాములను వదలకుండా ధ్వంసం చేసి ఆక్రమించడం వైసీపీ నేతలకే చెల్లు. తుమ్మలూరు రెవెన్యూ గ్రామ పరిధిలో 17, 628, 152, 38, 574 సర్వే నెంబర్లలో కొన్ని సంవత్సరాల క్రితం మూగ జీవాల తాగునీటి కోసం, ఆ చుట్టు ప్రక్కల భూగర్భ జలాలను పెంచేందుకు చెక్‌డ్యాములను నిర్మించారు. అయితే ఈ చెక్‌డ్యాములను గత ప్రభుత్వంలో వైసీపీ నేతలు ధ్వంసం చేసి ఆక్రమించేసి అక్కడ బోర్లు వేసుకుని భూములు సాగు చేస్తున్నారు. నీరు చెట్టు కింద చేసిన పనులకు గత వైసీపీ ప్రభుత్వం విజిలెన్స్ విచారణ పేరుతో బిల్లులు నిలబెట్టారు. ఏడాది క్రితం ఏర్పాటైన కూటమి ప్రభుత్వం ఆ బిల్లులను చెల్లించింది. ఈ చుట్టు పక్కల పొలాలు ఉన్న రైతులు గతంలో బోరుబావుల్లో నీరు పుష్కలంగా ఉండేదని మళ్లీ వాటర్‌షెడ్ల కింద చెక్‌డ్యాములను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

రూ.14లక్షల ఎరువుల అమ్మకాలు నిలుపుదల

- వ్యవసాయ, విజిలెన్స్ అధికారుల తనిఖీ
- రిటైల్ దుకాణంలో అనధికారిక గోడౌన్ బయటపడిన వైనం



మహాలక్ష్మి ఫర్టిలైజర్స్ దుకాణంలో రికార్డులను పరిశీలిస్తున్న అధికారులు

ప్రొద్దుటూరు రూరల్, జూలై 14 (ఆంధ్రజ్యోతి): ప్రొద్దుటూరు పట్టణంలోని ఎరువుల దుకాణాల్లో వ్యవసాయ శాఖ, విజిలెన్స్ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. సోమవారం కర్నూలు, తిరుపతికి చెందిన వ్యవసాయశాఖ, విజిలెన్స్ అధికారులు సంయుక్తంగా స్థానిక అధికారులతో కలిసి సోదాలు నిర్వహించారు. ఇందులో భాగంగా పట్టణంలోని మహాలక్ష్మి హోల్ సేల్, రీటైల్ ఫర్టిలైజర్స్ దుకాణంలో కర్నూలుకు చెందిన డీఆర్‌సీ కేంద్ర ఏడీఏ ఎస్.వెంకటేశ్వర్లు, తిరుపతి విజిలెన్స్ డీఎస్పీ పి.మల్లికార్జునరావు, కడప డీఏవో కార్యాలయ టెక్నికల్ ఏవో ఎస్.గోవర్ధన్, ప్రొద్దుటూరు వ్యవసాయ శాఖాధికారి ఎస్.వరాహరికుమార్‌లు కలిసి పలు రికార్డులను తనిఖీ చేశారు. దుకాణ నిర్వాహకులు అధిక మొత్తంలో స్టాకును ఉంచి అనధికారిక గోడౌన్‌ను నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. స్టాకు వివరాలను పరిశీలించి రూ.14లక్షలు విలువచేసే ఎరువుల అమ్మకాలను నిలుపుదల చేశారు. నియమ నిబంధనల ప్రకారం గోడౌన్‌ను ఏర్పాటు చేసుకుని అనుమతులు పొందిన తర్వాత ఈ స్టాకును అక్కడికి తరలించి తదుపరి అమ్మకాలకు అధికారులు ఆదేశాలు జారీ చేయనున్నారని ఏవో తెలిపారు.

బాలాయపల్లెలో సమస్యలపై ఆర్డీవో ఆరా



బాలాయపల్లెలో తాగునీటి బోరును పరిశీలిస్తున్న ఆర్డీవో చంద్రమౌళి

కాశినాయన జూలై 14(ఆంధ్రజ్యోతి): కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని బాలాయపల్లెలో సోమవారం బద్వేల్ ఆర్డీవో చంద్రమౌళి పర్యటించి తాగు, సాగునీటి సమస్యలపై ఆరా తీశారు. ఆదివారం సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా బాలాయపల్లెకు వచ్చిన రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, బద్వేల్ టీడీపీ సమన్వయకర్త రితీష్‌రెడ్డిలకు గ్రామంలో తాగునీటి సమస్య అధికంగా ఉందని, తెలుగంగ నీటిని ఎత్తిపోతల ద్వారా బాలాయపల్లె చెరువుకు అందించాలని, అంగన్వాడీ భవనం అన్యాక్రాంతమైందని, గతంలో మంజూరైన మా గ్రామ సచివాలయాన్ని వేరొక మండలానికి మార్చారని గ్రామస్తులు ఏకరువు పెట్టారు. సంబంధిత అధికారులు అందుబాటులో లేకపోవడంతో ఈవిషయాలన్నింటిని మంత్రి గొట్టిపాటి వెంటనే కలెక్టర్ దృష్టికి తీసుకపోయారు. కలెక్టర్ ఆదేశాలతో ఆర్డీవో చంద్రమౌళి సోమవారం గ్రామంలో పర్యటించి గ్రామస్తులతో, స్థానిక అధికారులు సిబ్బందితో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో బోర్లు ఎన్ని ఉన్నాయి.. వాటిలో నీటిలభ్యత ఏవిధంగా ఉందని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిరుపయోగంగా ఉన్న బోరును పరిశీలించి వాడుకలోకి తేవాలని ఆదేశించారు. బాలాయపల్లె చెరువుకు ఎత్తిపోతల ద్వారా నీరు అందించే విషయంపై క్షేత్రస్థాయిలో పర్యటించి సాధ్యా సాధ్యాలపై చర్చించారు.. అనంతరం గొంటువారిపల్లె గ్రామసచివాలయంలో అధికారులు, సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశమై గ్రామసమస్యలపై సమీక్షించారు. కార్యక్రమంలో తహసీల్దారు వెంకటసుబ్బయ్య, ఈవోపీఆర్డీ ముజఫర్ రహీమ్, డీఈ అబ్దుల్ ఖాదర్, ఆర్ఐ అమర్‌నాథ్‌రెడి, ఏఈలు బాలపుల్లయ్య, ఓబయ్య, టీడీపీ నాయకులు డి.క్రిష్టారెడ్డి, జయరామిరెడ్డి, పి.పోలిరెడ్డి, నాయనపల్లె రమణారెడ్డి ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

హైవపర్ విద్యుత్తు లైన్‌ను అడ్డుకున్న రైతులు



చింతకొమ్మదిన్నె చెరువులో నిర్మిస్తున్న హైపవర్ టవర్ల నిర్మాణ పనులను అడ్డుకున్న రైతులు

సీకేదిన్నె, జూలై 14 (ఆంధ్రజ్యోతి): పవర్‌గ్రిడ్ కార్పొరేషన్‌వారు అనంతపురం నుంచి కడపకు తీసుకొస్తున్న 400 కేవీ హైటెన్షన్ విద్యుత్తు టవర్ నిర్మాణ పనులను రైతులు అడ్డుకున్నారు. చింతకొమ్మదిన్నె చెరువులో సోమవారం హైటెన్షన్ టవర్ నిర్మాణం జరుగుతున్న విషయం తెలుసుకున్న మండలంలోని లింగారెడ్డిపల్లె, దవలాస్‌పురం, పడిగెలపల్లి, బుగ్గలేటిపల్లి జమాల్‌పల్లి, తదితర గ్రామాల రైతులు అక్కడకు చేరుకుని అధికారులను ముట్టడించి టవర్ నిర్మాణ పనులను అడ్డుకున్నారు. నిర్మాణపు డిజైన్‌లో లోపాలు ఉన్నాయని, వాటిని సవరించకుండా అధికారులు ఇష్టం వచ్చినట్లు టవర్లు వేస్తే తమకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. ఈ నిర్మాణం ద్వారా కడప-రాయచోటి జాతీయ రహదారికి సమాంతరంగా దాదాపు నాలుగైదు కిలోమీటర్లు లైన్ వెళుతుందన్నారు. జాతీయ రహదారి విస్తరణ పనులతోపాటు రెండు జిల్లాలకు కనెక్టివిటి అధికంగా ఉందని, రాబోవు కాలంలో అభివృద్ధికి విద్యుత్తు టవర్లు ఆటంకంగా మారుతాయన్నారు. జాతీయ రహదారికి సమాంతరంగా విద్యుత్తు లైన్ వెళ్లడం ద్వారా తాము ఎంతో విలువైన పొలాలను కోల్పోతామన్నారు. పవర్‌గ్రిడ్ అధికారులు అనంతపురం, గుత్తి, కడప కార్యాలయాలను సంప్రదించి అర్జీలు సమర్పించినప్పటికీ ఎటువంటి మార్పులు చేయకపోవడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంపై సంవత్సరం క్రితమే జిల్లా కలెక్టర్‌కు గ్రీవెన్స్ నందు ఫిర్యాదు చేశామన్నారు. పక్కా వ్యాపార సంస్థ అయిన పవర్‌గ్రిడ్ కడప-రాయచోటి జాతీయ రహదారి వెంబడి పొలాల మీదుగా డిజైన్లు తయారు చేసి రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపించారు. కడప ఆర్డీవో, చింతకొమ్మదిన్నె తహసీల్దారుకు రైతులు సమస్య వివరించడంతో లైన్లు పక్కకు మార్చి రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలని సూచించినా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పాత డిజైన్ ప్రకారమే తిరిగి నిర్మాణాలు చేపట్టేందుకు అధికారులు చర్యలు చేపట్టడంపై రైతులు ఆందోళన చేపట్టి టవర్ నిర్మాణాన్ని అడ్డుకున్నారు. ఇప్పటికైనా పవర్‌గ్రిడ్ అధికారులు తమ డిజైన్లు మార్చుకుని ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు.

ఉత్సాహంగా సాగిన బ్యాడ్మింటన్ పోటీలు



జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న దృశ్యం

ప్రొద్దుటూరు టౌన్, జూలై 14 (ఆంధ్రజ్యోతి): జిల్లాస్థాయి అండర్-11, అండర్-13 బ్యాడ్మింటన్ ఎంపికలు సోమవారం జార్జ్‌కారోనేషనల్ క్లబ్‌లో ఉత్సాహంగా సాగాయి. ఈ ఎంపికల్లో జిల్లా వ్యాప్తంగా 200 మంది బాలబాలికలు పాల్గొనగా సింగిల్స్, డబుల్స్ విభాగంలో పోటీలు నిర్వహించి జిల్లా జట్టుకు ఎంపిక చేసినట్లు బ్యాడ్మింటన్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ సింగం భాస్కర్‌రెడ్డి, జార్జిక్లబ్ కార్యదర్శి సుధాకర్ తెలిపారు.

జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులు అండర్-11 బాలికల విభాగంలో డి.ప్రణవి, సత్యరాయ్, తారావాకింగ్స్ (కడప), అండర్-13 బాలికల విభాగంలో డి.ప్రణవి, ఎం.అక్షర (కడప), నిహతిరెడ్డి, తారికారెడ్డి (ప్రొద్దుటూరు) ఎంపికయ్యారు. అండర్-11 బాలుర విభాగంలో పీటీజీ గౌతమ్, ఎస్‌వీ సాత్విక్‌రెడ్డి, హవీష్ (ప్రొద్దుటూరు), అండర్-13 బాలుర విభాగంలో ఎ.త్రిషాల్‌రెడ్డి, ఆదినారాయణరెడ్డి, పీటీజీగౌతమ్ (ప్రొద్దుటూరు) ఎంపికయ్యారు. కార్యక్రమంలో బ్యాడ్మింటన్ అసోసియేషన్ కోశాధికారి నాగరాజు, ఉపాధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, బాలనాగయ్య, టోనీశ్యామ్యూల్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఎకరాకు నీటిని అందిస్తాం : పుట్టా



రాజోలి జలాశయం నుంచి నీటిని విడుదల చేస్తున్న ఎమ్మెల్యే పుట్టా

మైదుకూరు రూరల్, జూలై 14 (ఆంధ్రజ్యోతి): కేసీ ఆయకట్టు కింద చివరి ఎకరాకు నీటిని అందిస్తామని మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్ అన్నారు. రాజుపాలెం మండలంలోని రాజోలి జలాశయం నుంచి సోమవారం కేసీ మెయిన్ కెనాల్‌కు ఆయన నీటిని విడుదల చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో కేసీ కెనాల్ ఆయకట్టును పట్టించుకొన్న పాపాన పోలేదని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి కేసీ కెనాల్ మరమ్మత్తుల కోసం రూ.కోటి 60 లక్షలు మంజూరు చేసిందన్నారు. అలగనూరు రిజర్వాయర్‌లో ఆనకట్ట పనులను పూర్తి చేసి కేసీ ఆయకట్టు కింద రైతులు ఏడాదికి రెండు కార్లు పంటలను పండించేలా చేస్తామన్నారు. కార్యక్రమంలో కేసీ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ గురివిరెడ్డి, నంద్యాల రాఘువరెడ్డి, టీడీపీ పట్టణ అధ్యక్షుడు దాసరిబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపీ రవీంద్ర, ధనపాల జగన్, పొలిమేర శివవంకర్ రెడ్డి, బోరెడ్డి రమణారెడ్డి, అన్నవరం సుధాకర్‌రెడ్డి, తుపాకుల రమణ, బండి అమర్‌నాథ్, కేసీ కెనాల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మా కుమార్తె వివాహానికి రండి

- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు గోవర్ధన్‌రెడ్డి ఆహ్వానం



ముఖ్యమంత్రికి వివాహ ఆహ్వానపత్రిక ఇస్తున్న గోవర్ధన్‌రెడ్డి దంపతులు

కడప ఎర్రముక్కపల్లె, జూలై 14 (ఆంధ్రజ్యోత): మా కుమార్తె వివాహానికి వచ్చి ఆశీర్వదించాలని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్.గోవర్ధన్‌రెడ్డి ముఖ్యమంత్రిని కోరారు. సోమవారం సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడును కలిసి తన కుమార్తె వివాహ ఆహ్వాన పత్రికను అందజేశారు. వివాహానికి హాజరు కావాలని కోరారు. ఆగస్టు 14వ తేదీ తిరుమలలో వివాహం, ఆగస్టు 24న కడప నగరంలోని మాధవి కన్వెన్షన్‌లో రిసెప్షన్ జరుగుతుందని ముఖ్యమంత్రికి తెలిపారు. ఇందుకు చంద్రబాబునాయుడు రిసెప్షన్‌కు వస్తానని తెలిపారని గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు.

లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే చర్యలు

ప్రొద్దుటూరు, జూలై 14 (ఆంధ్రజ్యోతి): లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే అటువంటి స్కానింగ్ సెంటర్లపై కఠిన చర్యలు తప్పవని డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ గీత తెలిపారు. సోమవారం స్థానిక జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో సబ్ డిస్ట్రిక్ లెవెల్ అడ్వైజరీ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డాక్టర్ గీత మాట్లాడుతూ ఆడపిల్లలను రక్షించాలంటే లింగనిర్ధారణ జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఎవరైనా స్కానింగ్ సెంటర్లలో లింగనిర్ధారణ పరీక్షలు చేస్తున్నట్లు తెలిస్తే కమిటీ దృష్టికి తీసుకురావాలన్నారు. జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రూపానంద్, కమిటీ సభ్యులు గైనకాలజిస్టు డాక్టర్ యశ్వస్విని, డాక్టర్ కిరణ్, రేడియాలజిస్ట్ డాక్టర్ గోపాల్, శ్రీదేవి దేవదాసు తదితరులు పాల్గొన్నారు.

ఎన్ని రోజులైనా.. ఇంతేనా..?

- అలాగే వదిలేస్తారా, చదును చేసేదేమైనా ఉందా.?
- ప్రయాణికులకు ఇబ్బందిగా గ్రావెల్ కుప్పలు



హైవేలో చిన్నమాచుపల్లె వద్దరోడ్డు పక్కన వేసిన గ్రావెల్ కుప్పలు

చెన్నూరు, జూలై 14 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని చెన్నూరు నుంచి కడప వెళ్లే హైవేలో గ్రావెల్ కుప్పలు ఇబ్బందిగా మారాయి. రహదారికి మార్జిన్ వైపు ఈ గ్రావెల్ కుప్పలు చదను చేసేందుకు తోలి అలాగే వదిలేశారు. చాలా రోజులుగా ఈ కుప్పలు రోడ్డు మార్జిన్ దాటి హైవేలోకి ఉన్నాయి. దీంతో పగలు సమస్య లేదు కానీ చీకటి పడితే రోడ్డు మార్జిన్ వైపు ఆటోలు, ద్విచక్ర వాహనాలు, కార్లు వంటివి వెళితే వాటి వేగంతో కుప్పలు ఎక్కి ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. కాగా కొంతమంది ద్విచక్రవాహనదారులు కిందపడి గాయాలపాలయ్యారు. ఈ కుప్పలతో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. హైవే పనులు చేపట్టడం మంచిదే. అయితే ఇలాంటి చిన్న చిన్న పనులు కూడా నిర్లక్ష్యం చేయకుండా పూర్తి చేయాల్సింది పోయి అలాగే వదిలేస్తే ఎలా, కుప్పలు చిన్నవే కావచ్చు, జరిగే ప్రమాదాలు పెద్దవని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డుమార్జిన్‌లో వేసిన కుప్పలను తక్షణం చదను చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలని వాహన చోదకులు కోరుతున్నారు.

ఎరువుల వాడకంపై అవగాహన పెంచుకోవాలి

సీకేదిన్నె, జూలై 14 (ఆంధ్రజ్యోతి): రైతులు ఎరువుల వాడకంపై అవగాహన పెంచుకోవాలని తిరుపతి వ్యవసాయ కళాశాల అధ్యాపకుడు శ్రీనివాసాచారి తెలిపారు. స్థానిక ఊటుకూరు కృషివిజ్ఞాన కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు ఎరువుల వాడకంపై సోమవారం అవగాహన కలిగించారు. రైతులు ఇష్టం వచ్చినట్లు ఎరువులు వాడకుండా పర్యావరణ పరిరక్షణలో భాగంగా శాస్త్రవేత్తలు, అధికారుల సూచనల మేరకు సేంద్రియ ఎరువులు, పోషకాలను జోడించాలన్నారు. నేల నిర్మాణాన్ని మెరుగుపరచుకోవడం కోసం సేంద్రియ పద్ధతిలో సాగుకు రైతులు తనవంతు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

రైతులపై యంత్రాల భారం

- పెరిగిన ట్రాక్టర్ బాడుగలు
- మించిపోతున్న వ్యవసాయం ఖర్చులు

వీరపునాయునిపల్లె, జూలై 14 (ఆంధ్రజ్యోతి): పెట్టుబడులు పెరుగుతుండడంతో ప్రతి ఏటా వ్యవ సాయం భారంగా మారుతోందని రైతులు ఆందోళన చెందుతున్నారు. వీరపునాయునిపల్లె మండలంలో దాదాపు వ్యవసాయ భూములు వర్షాధారం కింద రైతులు ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారు. ఈ ప్రాంతంలో సర్వరాయసాగర్ రిజర్వాయర్ జలా శయం ఉన్నా వ్యవసాయ పొలాలకు నీరురాక పోవడంతో వర్షాధారిత పంటలపై ఆధారపడాల్సి వస్తోంది. ఇందులో భాగంగానే ప్రకృతివైపరీత్యాల వల్ల దెబ్బతింటున్నాయి. రైతులు వేరుశనగ కంది, పెసర, మినుము పంటలు సాగుచేస్తున్నా పెట్టు బడులు చేతికి అందక అప్పుల ఊబిలో కూరుకు పోతున్నామని పలువురురైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.చేసిన అప్పులు కట్టలేక వడ్డీలు పెరుగుతున్నాయని, అప్పులు పుట్టలేదని రైతుల పరిస్థితి దయనీయంగా మారిందని ఆందోళన చెందుతున్నారు. అంతేకాకుండా పల్లెల్లో కాడెద్దులు కరువు కావడంతో వ్యవసాయానికి యంత్రాలపై ఆధారపడాల్సిన దుస్థితి ఏర్పడుతోందన్నారు. పొలాలను దుక్కులు చేసేందుకు ట్రాక్టర్‌కు గంటకు రూ.1000 చెల్లించాల్సి వస్తోందన్నారు. దీంతో సాగుకుపెట్టుబడులు పెరిగిపోతున్నాయని కాడె ద్దులు ఉన్నప్పుడు ఇంత ఖర్చులు వచ్చేవి కాదని అంటున్నారు. రెండు దశాబ్దాలుగా పంటలు దెబ్బతిని రైతులు నష్టపోతుండడంతో దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నామని రైతులు ఆవేదన చెందుతున్నారు. పైగా అతివృష్టి, అనావృష్టితో పంటలు దెబ్బతినడంతో నష్టపోతునామని రైతులు పేర్కొంటున్నారు. రోజురోజుకు సాగువిస్తీర్ణం తగ్గిపోతోంది. ఇది ఆందోళన కలిగించే విషయం.



ట్రాక్టర్‌తో సేద్యం చేస్తున్న దృశ్యం

భక్తులకు దర్శనభాగ్యం కల్పించాలన్నదే ఉద్దేశ్యం

చక్రాయపేట, జూలై 14 (ఆంధ్రజ్యోతి): గండి వీరాంజనేయస్వామి భక్తులకు దర్శనభాగ్యం కల్పించాలనే గానీ ఏ రాజకీయ ఉద్దేశం లేదని చైర్మన్ కావలి కృష్ణతేజ పేర్కొన్నారు. సోమవారం గండి దేవస్థానం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేవుని దర్శనం కల్పించాలని ఆరాటపడుతున్నామే తప్ప శిలాఫలకాలపై పేర్లు పడాలని ఏమీ లేవన్నారు. ఏడాది క్రితమే పనులు పూర్తిచేయాలని సంకల్పించగా నత్తనడకన జరుగుతుంటే ముఖ్యమంత్రి, కమిషనర్, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌కు ఫిర్యాదు చేశామన్నారు. ప్రస్తుతం గుడిలో ప్రహరీ గోడ, ధ్వజస్తంభం, రాజగోపురం పనులు జరుగుతున్నాయన్నారు. ఇవి పూర్తికాగానే ప్రారంభించడం జరుగుతుందన్నారు. జూన్ కల్లా గుడిని ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని ఆర్‌జేసీ ఆజాద్ చెప్పారన్నారు. పనులు జరగకపోవడంతో ఆలస్యమవుతోందన్నారు. కార్యక్రమంలో బోర్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణులకు అండగా కూటమి ప్రభుత్వం

కడప మారుతీనగర్, జూలై 14 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో పాలన సాగిస్తున్న కూటమి ప్రభుత్వంలో బ్రాహ్మణులకు అండగా ఉంటుందని టీడీపీ జిల్లా అధ్యక్షుడు ఆర్.శ్రీనివాసరెడ్డి అన్నారు. ఏపీ పురోహిత బ్రాహ్మణ సమాఖ్య ఆధ్వర్యంలో సోమవారం స్థానిక విష్ణుప్రియ కళ్యాణమండపంలో పంచమ స్మార్త పరీక్షలు నిర్వహించారు. పురోహిత సమాఖ్య పెద్దలు వై.నరసింహమూర్తి, పి.నారాయణమూర్తి, అంజన్‌కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆర్.శ్రీనివాసరెడ్డి హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో వారణాశి శ్రీధర్‌శర్మ పాల్గొన్నారు. పురోహిత పరీక్షల్లో దాదాపు 500 మంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఖైదీ వద్ద సెల్‌ఫోన్, చార్జర్ లభ్యం

కడప క్రైం, జూలై 14 (ఆంధ్రజ్యోతి):కడప కేంద్ర కారాగారంలో ఎర్రచందనం కేసులో శిక్ష అనుభవిస్తున్న ఖైదీ వద్ద సెల్‌ఫోన్‌తో పాటు చార్జర్ కూడా లభ్యమైనట్లు తెలుస్తోంది. జైలు అధికారులు ఇటీవల తనిఖీ నిర్వహించగా ఆ ఖైదీ వద్ద సెల్‌ఫోన్ దొరికింది. దీంతో అధికారులు ఆ ఖైదీని అధికారులు మందలించడంతో సెల్‌ఫోన్‌కు సంబంధించిన చార్జర్ కూడా బ్యారక్ సమీపంలో భూమిలో పాతిపెట్టినట్లు గుర్తించారు. తరచూ ఆ ఖైదీ వద్ద సెల్‌ఫోన్లు దొరకటం విశేషం. అయితే ఆ ఖైదీని ప్రత్యేక బ్యారక్‌లో ఉంచి మళ్లీ వదిలిపెట్టినట్లు సమాచారం.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి : డీఎస్పీ

జమ్మలమడుగు, జూలై 14(ఆంధ్రజ్యోతి): సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని, జాగ్రత్తలు పాటించాలని డీఎస్పీ వెంకటేశ్వరరావు సూచించారు. సోమవారం సాయంత్రం స్థానిక సాయిపరమేశ్వర డిగ్రీ కళాశాల ఆవరణంలో విద్యార్థినులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవ్‌టీజింగ్ గురించి నష్టాలు, చర్యలు, అలాగే శక్తియాప్, డయల్ 100, 112, సైబర్ క్రైం తదితర వాటిపై వివరించారు. కార్యక్రమంలో సీఐ లింగప్ప, ప్రిన్సిపాల్ నాగేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇసుక, మట్టి తవ్వకాలపై వార్తలు రాస్తావా..

- 'ఆంధ్రజ్యోతి' విలేకరిపై తహసీల్దారు చిందులు

జమ్మలమడుగు, జూలై 14(ఆంధ్రజ్యోతి): మండలంలో, గ్రామాల్లో, పెన్నానదిలో ఇసుక, మట్టి తవ్వకాలపై వార్తలు రాస్తావా అంటూ స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో 'ఆంధ్రజ్యోతి' విలేకరిపై తహసీల్దారు శ్రీనివాసరెడ్డి చిందులు వేశారు. మట్టి, ఇసుక తవ్వకాలపై రోజూ వార్తలు రాస్తావేంటి.. నేనేమైనా రోడ్లమీదకు వచ్చి ఉండాలా.. మైనింగ్‌వారిపై రాయండి, వాళ్లేమో ఎక్కడో ఉండి రారు అన్నారు. జమ్మలమడుగులో ఎక్కడైనా మట్టి, ఇసుక పోతుంటాయి. అనుమతులు తీసుకున్నారో లేదో తెలియదని ఒక కాంట్రాక్టర్ ఎదురుగానే ఆగ్రహం వ్యక్తం చేశారు. 13వ తేదీ ఆదివారం అడ్డూ అదుపు లేకుండా ఇసుక దోపిడీ అని, స్టీల్‌ప్లాంట్ శిలాఫలకాల వద్ద మట్టి తరలిస్తున్నారని రాశావు, వాళ్లందరికి నేను కాపలా ఉండలా, ఇక నుంచి అలాంటి వార్తలు రాయకూడదని హెచ్చరించారు.

తూతూమంత్రంగా సమావేశాలు

నల్లరిబ్బన్లు ధరించి జేఎల్ఎం గ్రేడ్-2ల నిరసన



నల్లరిబ్బన్లు ధరించి నిరసన తెలియజేస్తున్న జేఎల్ఎం గ్రేడ్-2లు

కడపనాగరాజుపేట, జూలై 14 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ యాజమాన్యం తమకు నచ్చిన యూనియన్లతో చర్చిస్తున్నామని చెప్పి తూతూ మంత్రంగా సమావేశాలు నిర్వహించి మభ్యపెడుతున్నారే తప్ప ఏ సమస్యకు పరిష్కారం చూపడం లేదని గ్రామ, వార్డు సచివాలయ ఎనర్జీ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లికార్జునరెడ్డి, జిల్లా కార్యదర్శి వై.కృపాకర్, ఉపాధ్యక్షుడు మల్లికార్జున అన్నారు. సోమవారం జేఎల్ఎం గ్రేడ్-2ల సమస్యల పరిష్కారం కోసం డివిజనల్ ఇంజనీర్ కార్యాలయం ముందు నల్లరిబ్బన్లు ధరించి నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, కుళాయప్ప, ప్రకాష్‌రాజ్, కె.నాగేంద్ర, శ్యామ్, సత్తార్, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

ఇంజనీరింగ్ కార్మికులకు న్యాయం చేయాలి



కార్పొరేషన్ ఎదుట నిరసన తెలుపుతున్న కార్మికులు

కడప ఎర్రముక్కపల్లె, జూలై 14 (ఆంధ్రజ్యోతి): కడప కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న ఇంజనీరింగ్ కార్మికులకు న్యాయం చేయాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయీస్ యూనియన్ నగర కమిటీ అధ్యక్షుడు సుంకర రవి డిమాండ్ చేశారు. సోమవారం కార్పొరేషన్ ఎదుట ఇంజనీర్ కార్మికుల సమ్మెకు మద్దతుగా మున్సిపల్ పారిశుద్య కార్మికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీఓ నెంబర్ 36 ప్రకారం కార్మికులకు రూ.24,500 చెల్లించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ పారిశుద్య ఇంజనీరింగ్ కార్మికులకు తల్లికి వందనం పథకాన్ని అమల చేయాలన్నారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి వినతిపత్రం అందజేశామన్నారు. కార్యక్రమంలో కార్మిక నాయకులు,కార్మికులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

హెల్త్ కార్డు బకాయిలను తక్షణమే చెల్లించాలి

బద్వేలు, జూలై 14(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులకు ఎంప్లాయీస్ హెల్త్‌కార్డు పై మంజూరు చేసే బిల్లులను తక్షణమే చెల్లించాని ఏపీ విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా గౌరవాధ్యక్షుచి హనుమంతరావు డిమాండ్ చేశారు. సోమవారం మొల్ల సాహితీ పీఠం కార్యాలయంలో ఆయన మాట్లాడారు.

నగర పాలక సంస్థ ఇంజనీర్‌ను విధుల నుంచి తప్పించాలి: ఏఐటీయూసీ

కడప సెవెన్ రోడ్స్, జూలై 14 (ఆంధ్రజ్యోతి): కడప నగరపాలక సంస్థలో ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న వ్యక్తి సంవత్సరాల తరబడి వివిధ హోదాల్లో తిష్టవేసి అభివృద్ధికి ఆటంకం కలిగిస్తూ కాంట్రాక్టర్లకు కొమ్ముకాస్తున్న ఉద్యోగిని విధుల నుంచి తప్పించాలని ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రటరీ బాదుల్లా డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక హోచిమిన్ భవన్‌లో ఆయన మాట్లాడుతూ సుమారు రూ.15కోట్లకు సంబంధించిన 142 పనులు రెండు నెలలుగా టెండర్లు పిలిచి అగ్రిమెంట్ చేసుకున్నాపనులు ప్రారంభించకుండా తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్న ఉద్యోగిపై ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కె.లింగన్నపాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు



వాహనాలను తనిఖీ చేస్తున్న సీఐ చాంద్‌బాష

పులివెందుల, జూలై 14 (ఆంధ్రజ్యోతి): వాహనదారులు నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పులివెందుల అర్బన్ సీఐ చాంద్‌బాష హెచ్చరించారు. సోమవారం పట్టణంలోని రింగురోడ్డులో వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ట్రిపుల్‌రైడింగ్, ఓవర్ స్పీడ్, బైక్ రేసింగ్ చేస్తున్న వారికి కౌన్సెలింగ్ ఇచ్చి హెచ్చరించారు. నిబంధనలు పాటించాలని సూచించారు. హెల్మెట్ తప్పక ధరించాలన్నారు. లైసెన్స్, ఆర్సీలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు



శిబిరాన్ని తొలగిస్తున్న పోలీసులు

కడప సెవెన్ రోడ్స్, జూలై 14 (ఆంధ్రజ్యోతి): న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని దళితులు 29 రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తుంటే అధికారులు స్పందించకపోవడం, పోలీసులతో ఉద్యమాలను అణచివేయాలని, టెంట్‌ను తొలగించి దళితులను భయభ్రాంతులకు గురిచేయడం తగదని రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్‌రెడ్డి అన్నారు. సోమవారం కడప ఆర్డీఓ కార్యాలయ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత కడప దళితుల భూమి సమస్యను పరిష్కరించకుండా కాలయాపన చేస్తే ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

సమస్యల పరిష్కారంలో మధ్యవర్తిత్వం చక్కటి ప్రక్రియ

కడప రూరల్, జూలై 14(ఆంధ్రజ్యోతి) : నైపుణ్యంతో కక్షిదారుల సమస్యలను పరిష్కరించుకొనే అవకాశాన్ని కల్పించే ప్రత్యేక ప్రక్రియే మధ్యవర్తిత్వమని ఇన్‌చార్జ్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి(ఆరో అదనపు జిల్లా న్యాయమూర్తి) ఎస్.శాంతి పేర్కొన్నారు. జిల్లా కోర్టు ప్రాంగణంలో సోమవారం మధ్యవర్తిత్వంపై న్యాయవిజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జడ్జి వర్చువల్‌గా ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డీఎల్ఎస్ఏ ఇన్‌చార్జ్ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి కె. ప్రత్యూషకుమారి, ప్యానల్ న్యాయవాదులు, పారాలీగల్ వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

కడప రూరల్, జూలై 14(ఆంధ్రజ్యోతి) : రిటైర్డ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు వెంటనే చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ రూరల్ డెవలప్‌మెంట్ అండ్ ఇంజనీరింగ్ రిటైర్డ్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.వి. రంగాచార్లు, రిటైర్డ్ డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారి డాక్టర్ సి. వెంకటేష్ పేర్కొన్నారు. జడ్పీ ఆవరణలోని డీపీఆర్‌సీ భవనంలో సోమవారం ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ రూరల్ డెవలప్‌మెంట్ అండ్ ఇంజనీరింగ్ రిటైర్డ్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక డైరక్టరేట్‌ను ఏర్పాటుచేయాలన్నారు. రిటైర్ అయిన వారికి లీవ్ ఎన్‌కాష్‌మెంట్ బిల్లులను వెంటనే చెల్లించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా నూతన బాడీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడుగా ఎ. ముకుంద రెడ్డి, ఉపాధ్యక్షుడుగా జి. కేశవులు, జనరల్ సెక్రటరీగా వి.వి. రమణా, ట్రెజరర్‌గా కృష్ణారెడ్డి, అడ్వజర్‌గా సి.వెంకటేష్, కన్వీనర్స్‌గా కె. చంద్రశేఖర్‌రెడ్డి, యం.వి. నరసింహులు, ఉమన్ కో-ఆర్డినేటర్స్‌గా సి. నిర్మలాదేవి, యన్.ఏ. తాయారమ్మ ఎన్నికయ్యారన్నారు.



నూతనంగా నియమితులైన జిల్లా కమిటీ సభ్యులు

పడకేసిన పారిశుధ్యం..!

అపరిశుభ్రంగా ఆజాద్‌నగర్

సీకేదిన్నె, జూలై 14 (ఆంధ్రజ్యోతి): చింతకొమ్మదిన్నె మండలం ఆజాద్‌నగర్‌లో పరిసరాలు అపరిశుభ్రంగా మారి దోమలు, దుర్వాసన, వ్యాధులకు నిలయంగా మారాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. అయినప్పటికీ అధికారులు పట్టించుకోవడంలేదని దీంతో ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపోయి చెత్తదిబ్బలా తయారైందన్నారు. ఆజాద్‌నగర్ మెయిన్‌రోడ్డుతోపాటు వృద్ధాశ్రమం సమీపంలో చెత్త దిబ్బలు ఎక్కువగా ఉన్నట్లు స్థానికులు చెబుతున్నారు. నిత్యం అనేక మంది ఈ మార్గంలో తిరుగుతున్నప్పటికీ, ఇక్కడ చెత్త వేయరాదని హెచ్చరిక బోర్డు వేసినప్పటికీ ప్రజలు ఎక్కడ పడితే అక్కడ చెత్త వేస్తున్నారు. దీంతో అక్కడ శుభ్రం చేసినప్పటికీ కొద్దిరోజులకే చెత్తదిబ్బలా తయారవుతోంది. అధికారులు కల్పించుకుని చెత్త ఎక్కడ పడితే అక్కడ వేయకుండా చూడాలని అదే విధంగా ప్రజలకు చెత్త నిర్వహణపై అవగాహన కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.



ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోండి

సింహాద్రిపురం, జూలై 14 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుస్తోందని, ప్రజలు పథకాలు సద్వినియోగం చేసుకోవాలని పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ మారెడ్డి రవీంద్రనాథరెడ్డి(బీటెక్ రవి) సూచించారు. సోమవారం మండల కేంద్రమైన సింహాద్రిపురలోని బీడీ కాలనీలో సుపరిపాలనలో తొలి అడుగు-ఇంటింటికి మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఏడాది పాలనలో ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు గురించి ఆయన ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తుంగభద్ర ప్రాజెక్ట్ హైలెవెల్ కెనాల్ చైర్మెన్ మారెడ్డి జోగిరెడ్డి, వేంపల్లి మండల పరిశీలకుడు అజ్జుగుట్టు రఘునాథరెడ్డి, పుప్పాల శ్రీధర్‌రెడ్డి, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రజలతో మాట్లాడుతున్న బీటెక్ రవి

సూపర్‌సిక్స్ పథకాలతో వైసీపీకి చెక్ పెట్టిన చంద్రబాబు

కడప మారుతీనగర్, జూలై 14 (ఆంధ్రజ్యోతి) : చంద్రబాబు సూపర్‌సిక్స్ పథకాల హామీ అమలులో ప్రజలకు మరింత చేరువై వైసీపీకి పూర్తిస్థాయిలో చెక్ పెట్టారని టీడీపీ పద్మశాలి సాధికార సమితి రాష్ట్ర నాయకుడు మాసా కోదండరామ్ అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా సోమవారం స్థానిక 37వ డివిజను బూత్ నెంబరు 157లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నగర ప్రధాన కార్యదర్శి జయకుమార్, ఆనందరావు పాల్గొన్నారు.

హెల్త్ కార్డు బకాయిలను తక్షణమే చెల్లించాలి

బద్వేలు, జూలై 14(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులకు ఎంప్లాయిస్ హెల్త్‌కార్డు పై మంజూరు చేసే బిల్లులను తక్షణమే చెల్లించాని ఏపీ విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు హనుమంతరావు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక మొల్ల సాహితీ పీఠం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు నెట్‌వర్క్ ఆసుపత్రులకు కోట్ల రూపాయలు బకాయిలు ఉన్నందున ఈహెచ్ఎస్ సేవలను అందించడం లేదని, దీనిని పరిగణనలోకి తీసుకుని కూటమి ప్రభుత్వం బకాయిలను మంజూరు చేయాలని కోరారు.

22న పంచాయతీ కార్మికుల 'చలో బద్వేలు'

● ఏఐటీయూసీ

పోరుమామిళ్ల, జూలై 14(ఆంధ్రజ్యోతి): పంచాయతీ కార్మికుల సమస్యలపై ఈనెల 22న చలో బద్వేలు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పిడుగు మస్తాన్, సీపీఐ మండల కార్యదర్శి రవికుమార్ తెలిపారు. పోరుమామిళ్లలోని పంచాయతీ కార్యాలయ ఆవరణంలో సోమవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలని, పెండింగులో ఉన్న వేతనాలు వెంటనే అందించాలని, 30 సంవత్సరాలు పైబడ్డ కార్మికులకు ఆన్‌లైన్ టెండర్ల ద్వారా కార్మికులను పంచాయతీలో నియామకం చేసుకుని కొనసాగించాలని డిమాండు చేశారు. సమస్యలు పరిష్కరించని పక్షంలో రిలే దీక్షలు చేపడతామన్నారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి ఓబులేసుకు వినతిపత్రం అందించారు.

విద్యుత్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి


ఆర్టీపీపీ మెయిన్ గేటు వద్ద నల్లబ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న విద్యుత్ కార్మికులు

ఎర్రగుంట్ల, జూలై 14(ఆంధ్రజ్యోతి): ఏపీ విద్యుత్ ఉత్పత్తి సంస్థలో పని చేస్తున్న ఉద్యోగులు, కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏఐటీయూసీ నాయకులు డిమాండు చేశారు. ఈ మేరకు సోమవారం స్థానిక ఆర్టీపీపీ మెయిన్ గేటు వద్ద విద్యుత్ కార్మికులతో కలిసి నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈసందర్భంగా కార్మికులు, నాయకులు మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించాలని యాజమాన్యానికి అనేక సార్లు విన్నవించినా పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన చాలీచాలని జీతాలతో ఉద్యోగ భద్రత లేకుండా పనిచేస్తున్న వారిందరికి మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా సంస్థనే నేరుగా జీతాలివ్వాలని, రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. 2022 పీఆర్‌సీ వేతన బకాయిలను వెంటనే ఒకేసారి చెల్లించాలన్నారు. ఉద్యోగులకు అపరిమిత నగదు రహిత వైద్యసేవలందించాలని కోరారు. ఉద్యోగ కార్మిక సమస్యల పరిష్కారం కోసం ఈనెల 21న చలో విజయవాడకు పిలుపునిచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో రాము, ఓబులేసు, నరసింహులు, బాలసుబ్బయ్య, సాంబశివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ కార్మికులను రెగ్యులర్ చేయాలి

పోరుమామిళ్ల, జూలై 14(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఏళ్ల తరబడి పని చేస్తున్న విద్యుత్ కార్మికులను రెగ్యులర్ చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు అన్నారు. సోమవారం స్థానిక అంబేడ్కర్ భవన్‌లో పోరుమామిళ్ల సబ్‌డివిజను విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ తరహాలో ఏపీలో కూడా కార్మికులకు కోటి రూపాయల ఇన్సురెన్స్ ఇవ్వాలన్నారు. 22వ పీఆర్సీ అరియర్స్‌ను రెగ్యులర్ ఉద్యోగులకు ఇచ్చిన విధంగా కాంట్రాక్టు కార్మికులకు కూడా ఇవ్వాలని, సమస్యల పరిష్కారానికి ఆగస్టు 8న సీఐటీయూ ఆధ్వర్యంలో చలో విద్యుత్ సౌధ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నౌషాద్, పఠాన్ మహబూబ్ పీరా, ఈశ్వరయ్య, సిద్దారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'స్మార్ట్‌మీటర్లను ఆపాలి'

మైలవరం, జూలై 14(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు స్మార్ట్ మీటర్ల బిగింపును తక్షణమే ఆపాలని చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు వీరనాల శివనారాయణ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో సీపీఎం మండల నాయకులు విద్యుత్తు శాఖ కార్యాలయం ముందు నిరసన తెలిపి విద్యుత్తు శాఖ అధికారులకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు కొండయ్య, నాయకులు లక్ష్మీనారాయణ, శేషయ్య, నారాయణ, దాసు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.


రహదారులపై ఉన్న గృహ వేస్టేజీని పరిశీలిస్తున్న కమిషనర్

భవన నిర్మాణ వేస్టేజీని ఎక్కడపడితే అక్కడ వేయరాదు

బద్వేలు, జూలై 14(ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా భవనాలు తొలగించగా ఏర్పడే మట్టి, ఇతర వేస్టేజీని ఎక్కడపడితే అక్కడ వేయకుండా బద్వేలు పట్టణంలోని సీమాంక్ ఆసుపత్రి పక్కనే ఉన్న నీటి కుంటలో మాత్రమే వేయాలని మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి సూచించారు. సోమవారం ఆయన సిబ్బందితో కలిసి పలు రహదారులను పరిశీలించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఇళ్ల వేస్టేజీని సీమాంక్ ఆసుపత్రి వద్ద వేయాలని గతంలోనే సూచించినా ఎవరూ పాటించలేదని, మరోసారి నిబంధనలను ఉల్లంఘిస్తే రూ.2 వేలు జరిమానా విధిస్తామని హెచ్చరించారు. 23 మంది ప్లానింగ్ సెక్రటరీలతో నిఘా ఉంచడం జరిగిందన్నారు.

ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి

జమ్మలమడుగు, జూలై 14(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని సీపీఐ జమ్మలమడుగు నియోజకవర్గ కార్యదర్శి ప్రసాద్ డిమాండ్ చేశారు. సోమవారం జమ్మలమడుగు ఎన్జీవో హోమ్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికలకు ముందు యువతకు ఇచ్చిన హామీలు నిరుద్యోగ భృతి, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెప్పి ఏడాది పూర్తయినప్పటికీ ఇంతవరకు వాటి గురించి మాట్లాడకపోవడం బాధాకరమన్నారు. సాంఘిక సంక్షేమ శాఖలో, ఆర్టీసీ, పోలీసు, రెవెన్యూ విభాగాల్లో వేల సంఖ్యలో పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వాటిని భర్తీ చేసి నిరుద్యోగ సమస్య తీర్చాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

విద్వేష కరపత్రాలు ముద్రించరాదు

పోరుమామిళ్ల, జూలై 14(ఆంధ్రజ్యోతి): కుల మత రాజకీయ విద్వేషాలు సృష్టించే విధంగా ఫ్లెక్సీలు, కరపత్రాలు, జిరాక్స్ కాపీలు తీసి అలజడి సృష్టించే విధంగా ప్రవర్తిస్తే, అటువంటి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ కొండారెడ్డి హెచ్చరించారు. సోమవారం స్థానిక పోలీసుస్టేషన్ ఆవరణలో పాత్రికేయులు, ఫోటోగ్రాఫర్లు, ఫ్లెక్సీల యజమానులు, ప్రింటర్స్ యజమానులు, జిరాక్స్‌సెంటరు యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా కులమత రాజకీయాలకు సంబంధించి కరపత్రాలు కానీ, ఫ్లెక్సీలు కానీ చేయాలని ఆర్డర్లు వస్తే చేయరాదని, ఆర్డరు ఇచ్చిన వ్యక్తి పూర్తి వివరాలు, ఆధార్‌కార్డు, పాస్‌పోర్టు సైజ్ ఫోటో తప్పకుండా తీసుకుని భద్రపరచాలన్నారు. శాంతిభద్రతల విషయంలో ప్రజలు పోలీసులకు సహకరించాలన్నారు.

విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా రామసుబ్బారెడ్డి



బద్వేలు, జూలై 14(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం బద్వేలు యూనిట్ అధ్యక్షుచిటగా ఎద్దుల రామసుబ్బారెడ్డి ఎన్నికయ్యారు. గతంలో ఈ స్థానంలో ఉన్న మీనాక్షిరెడ్డి మృతి చెందడంతో ఆయన స్థానంలో రామసుబ్బారెడ్డిని తాత్కాలిక అధ్యక్షుడిగా ఎన్నుకున్నట్లు కార్యవర్గ సభ్యులు తెలిపారు. అనంతరం రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగుల సంఘం అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. సంఘం కార్యదర్శి కత్తి బ్రహ్మయ్య, కోశాధికారి గంగన్న, గౌరవ సలహాదారు గడి పుల్లమరాజు, గంజికుంట పుల్లయ్య, ఆనందరావు, ప్రసాద్ తదితరులు నూతన అధ్యక్షుడిని సత్కరించారు.

విద్య, ఉద్యోగాల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలి


పోస్టర్లను ఆవిష్కరిస్తున్న బీసీ నేతలు

ప్రొద్దుటూరు టౌన్, జూలై 14(ఆంధ్రజ్యోతి): విద్య ఉద్యోగాల్లో బీసీల జనాభాకు తగినట్లు రిజర్వేషన్లు కల్పించాలని జాతీయ బీసీ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బడిగించల చంద్రమౌళి అన్నారు. సోమవారం స్థానిక సంఘ కార్యాలయంలో ఈనెల 17వ తేదీ విజయవాడలో నిర్వహించే జాతీయ బీసీ మహాసభ పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించి స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహిళా రిజర్వేషన్లలో ఓబీసీ మహిళలకు సబ్‌కోటా కల్పించాలని, అలాగే కేంద్రంలో ఓబీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన జనగణలో కుల గణన చేపట్టి బీసీ జనాభా లెక్క తేల్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం అదనపు జనరల్ సెక్రటరీ వెంకటకృష్ణయ్యయాదవ్, జిల్లా కన్వీనర్ మాదాసు మురళి, దేవానంద్, నాగమల్ల శంకర్, వెంకటరమణయాదవ్, ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ముక్తిరామలింగేశ్వరుడి హుండీ లెక్కింపు

ప్రొద్దుటూరు టౌన్, జూలై 14 (ఆంధ్రజ్యోతి): స్థానిక రామేశ్వరంలోని ముక్తిరామలింగేశ్వరస్వామి ఆలయంలో భక్తులు స్వామి వారికి సమర్పించిన కానుకలను సోమవారం లెక్కించారు. ఆరు నెలల కాలానికి రూ.1,27,657లు ఆదాయం వచ్చినట్లు ఆలయ చైర్మన్ మార్తల రాజారెడ్డి తెలిపారు. అనంతరం స్వామివారికి సోములవారిపల్లె పంచాయతీలో ఉన్న 39.84 ఎకరాల భూములకు ఆలయంలో బహిరంగ వేలంపాట నిర్వహించారు. ఈ వేలంపాటలో రూ.3,73,500 ద్వారా ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో శ్రీధర్, ఆలయ చైర్మను తెలిపారు. కార్యక్రమంలో ప్రొద్దుటూరు డివిజన్ ఇన్‌స్పెక్టర్ కిరణ్‌కుమార్‌రెడ్డి, దేవదాయ సిబ్బంది పాల్గొన్నారు.

రక్తదానం మరొకరికి ప్రాణదానం చేయడమే

● అర్బన్ సీఐ లింగప్ప



జమ్మలమడుగు, జూలై 14 (ఆంధ్రజ్యోతి): రక్తదానం చేయడం అంటే మరొకరికి ప్రాణదానం చేయడం లాంటిదని అర్బన్ సీఐ లింగప్ప తెలిపారు. సోమవారం జమ్మలమడుగులో స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వర్యంలో రక్తదాన వారోత్సవాల సందర్భంగా సురేంద్ర చారిటబుల్ ట్రస్టు, యువ బ్లడ్‌డోనర్స్ ఆర్గనైజర్స్ ఆధ్వర్యంలో పాత బస్టాండు గాంధీ విగ్రహానికి సమీపాన రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అర్బన్ సీఐ లింగప్ప హాజరై మాట్లాడారు. యువత స్వచ్ఛందంగా ముందుకొచ్చి రక్తదానం చేయడం చాలా సంతోషకరమన్నారు. రక్తదానంపై అపోహలు వీడి రక్తదానం చేసి ఆపదలో ఉన్నవారిని ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో బ్లడ్ స్టోర్ ఇన్‌చార్జి నెల్సన్, ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆస్పత్రి టెక్నీషియన్ ప్రసాద్‌రెడ్డి, డాక్టర్ శ్రీలత, ట్రస్టు చైర్మన్లు విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

16న రక్తదాన శిబిరం

ప్రొద్దుటూరు టౌన్, జూలై 14 (ఆంధ్రజ్యోతి): స్థానిక శివాలయం సెంటర్‌లో ఈనెల 16వ తేదీన రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు పట్టణంలోని స్వచ్ఛంద సేవా సంస్థల నిర్వాహకులు తెలిపారు. ఈ మేరకు సోమవారం ప్రెస్‌క్లబ్‌లో రక్తదాన శిబిరం పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్నాల్డ్ జిమ్ నిర్వాహకుడు న్యామతుల్లా, ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు బైసాని సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేయాలని కోరారు. సేకరించిన రక్త యూనిట్లను జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో స్వచ్ఛంద సేవా సంస్థల నిర్వాహకులు పాల్గొన్నారు.

దేశ పునర్నిర్మాణానికి కృషి చేయాలి


శోభాయాత్ర నిర్వహిస్తున్న ఏబీవీపీ నాయకులు

ప్రొద్దుటూరు టౌన్, జూలై 14(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు దేశ పునర్నిర్మాణానికి కృషి చేయాలని ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీ పాలక మండలిసభ్యుడు డాక్టర్ వరుణ్‌కుమార్‌రెడ్డి, ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కోడూరు మల్లికార్జున అన్నారు. ఏబీవీపీ 77వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురష్కరించుకుని పట్టణంలో విద్యార్థులతో శోభాయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏబీవీపీ 1949 జూలై 9న అయిదుగురు విద్యార్థులతో ఆవిర్భవించిందని, నేడు 60 లక్షల మంది సభ్యులతో దేశంలోనే అతి పెద్ద విద్యార్థి సంఘంగా గుర్తింపు పొందిందన్నారు. ఏబీవీపీ విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేయడమేకాక సామాజిక, దేశసేవ కార్యక్రమాల్లో పాలుపంచుకుంటోందని తెలిపారు. విద్యార్థులు స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకుని సమాజసేవలో పాల్గొనాలని సూచించారు. కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు చరణ్‌కుమార్, నగర కార్యదర్శి శివనారాయణ, శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు.

అభివృద్ధి ప్రదాత చంద్రబాబు


సమస్యలు అడిగి తెలుసుకుంటున్న రితేష్‌కుమార్‌రెడ్డి

బద్వేలుటౌన్, జూలై 14(ఆంధ్రజ్యోతి): అభివృద్ధి, సంక్షేమ ప్రదాత ముఖ్యమంత్రి చంద్రబాబు అని నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి రితేష్‌రెడ్డి, నియోజకవర్గ పరిశీలకుడు తుగ్గలి నాగేంద్ర అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డులోని సుమిత్రానగర్, మహబూబ్‌నగర్ కాలనీల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు వెంగల్‌రెడ్డి, రాగిమాను ప్రతాప్‌కుమార్, బిగ్‌బాస్, నాగభూషణం, రైస్‌మిల్లు ప్రసాద్, శివయ్యస్వామి, తదితరులు పాల్గొన్నారు.

బైక్ రేసింగ్ స్పెషల్ డ్రైవ్‌లో డీఎస్పీ

ముద్దనూరు, జూలై 14(ఆంధ్రజ్యోతి): స్థానిక పులివెందుల రోడ్డులోని పుల్లేరు వంక సమీపంలో సోమవారం పోలీసులు బైక్ రేసింగ్ స్పెల్ డ్రైవ్ ప్రత్యేక తనిఖీ నిర్వహించారు. జమ్మలమడుగు డీఎస్పీ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ తనిఖీలు చేపట్టారు. బైకులను తనిఖీ చేసి, వాహనదారులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. కార్యక్రమంలో సీఐ దస్తగిరి, పోలీసులు పాల్గొన్నారు.

తైక్వాండోలో విద్యార్థుల ప్రతిభ


తైక్వాండోలో బ్లాక్‌బెల్ట్ సాధించిన విద్యార్థులు

ప్రొద్దుటూరు టౌన్, జూలై 14(ఆంధ్రజ్యోతి): తైక్వాండో బ్లాక్‌బెల్ట్ పోటీల్లో ప్రొద్దుటూరు విద్యార్థులు ప్రతిభ కనపరిచారని మాస్టర్ మునీశ్వర్ తెలిపారు. తిరుపతి వేమన విజ్ఞాన కేంద్రం ఇండోర్ స్టేడియంలో శని, ఆదివారాల్లో ఈ పోటీలు నిర్వహించారు. ఉమ్మడి కడప, కర్నూలు, విశాఖపట్నం జిల్లాలకు చెందిన 40 మంది క్రీడాకారులు హాజరయ్యారు. ఈ పోటీల్లో వైవీఎస్ మున్సిపల్ గర్ల్స్ హైస్కూలు జవహర్ బాలకేంద్రంలో శిక్షణ పొందుతున్న విద్యార్థులు శివరాంరెడ్డి, వేదఅబిరామ్‌రెడ్డి, పునీత్‌రెడ్డి, కర్తవ్యార్జున్‌రాయుడులు ఉత్తమ ప్రతిభను కనపరిచి బ్లాక్‌బెల్ట్ సాధించారు. వీరు సెప్టెంబరులో విశాఖపట్నంలో జరిగే రాష్ట్రస్థాయి బ్లాక్‌బెల్ట్ పోటీల్లో, అక్టోబరులో చెన్నైలో జరిగే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. బ్లాక్‌బెల్ట్‌కు ఎంపికైన విద్యార్థులను మాస్టర్, తైక్వాండో ఇంటర్నేషనల్ రెఫరీ సుదర్శన్, తైక్వాండో రాష్ట్ర అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఆనంద్, బాలకృష్ణ, వెంకటేష్, రవిశంకర్‌రాజు, వైవీఎస్ మున్సిపల్ గర్ల్స్ హైస్కూలు హెచ్‌ఎం విజయభాస్కర్‌రెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.

ఇసుక, మట్టి తవ్వకాలపై వార్తలు రాస్తావా..

● 'ఆంధ్రజ్యోతి' విలేకరిపై తహసీల్దారు చిందులు

జమ్మలమడుగు, జూలై 14(ఆంధ్రజ్యోతి): మండలంలో, గ్రామాల్లో, పెన్నానదిలో ఇసుక, మట్టి తవ్వకాలపై వార్తలు రాస్తావా అంటూ స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో 'ఆంధ్రజ్యోతి' విలేకరిపై తహసీల్దారు శ్రీనివాసరెడ్డి చిందులు వేశారు. మట్టి, ఇసుక తవ్వకాలపై రోజూ వార్తలు రాస్తావేంటి.. నేనేమైనా రోడ్లమీదకు వచ్చి ఉండాలా.. మైనింగ్‌వారిపై రాయండి, వాళ్లేమో ఎక్కడో ఉండి రారు అన్నారు. జమ్మలమడుగులో ఎక్కడైనా మట్టి, ఇసుక పోతుంటాయి. అనుమతులు తీసుకున్నారో లేదో తెలియదని ఒక కాంట్రాక్టర్ ఎదురుగానే ఆగ్రహం వ్యక్తం చేశారు. 13వ తేదీ ఆదివారం అడ్డూ అదుపు లేకుండా ఇసుక దోపిడీ అని, స్టీల్‌ప్లాంట్ శిలాఫలకాల వద్ద మట్టి తరలిస్తున్నారని రాశావు, వాళ్లందరికి నేను కాపలా ఉండలా, ఇక నుంచి అలాంటి వార్తలు రాయకూడదని హెచ్చరించారు.

దాతల సహకారం అభినందనీయం

కలసపాడు, జూలై 14(ఆంధ్రజ్యోతి): గంగాయపల్లె మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి దాతల సహకారం అభినందనీయమని ఎంఈఓలు ప్రేమసాగర్, మస్తాన్‌వలీ అన్నారు. సోమవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ పాఠశాల ప్రహరీ, ఆటవస్తువుల ఏర్పాటు, టాయ్‌లెట్స్ నిర్మాణం, నోట్‌బుక్కుల పంపిణీ తదితరాల రూ.2 లక్షలకు పైగా విరాళంగా అందజేసిన చెన్నయ్య, చంద్రశేఖర్‌ల దాతృత్వం అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. కార్యక్రమంలో ఎస్టీయూ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి రామణారెడ్డి, క్లస్టర్ ప్రధానోపాధ్యాయురాలు మెర్సీమాలిని, ఎస్ఎమ్‌సీ చైర్మన్ రవి, రిటైర్డ్ ఉపాధ్యాయుడు నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు శేఖర్‌బాబు, సత్యనారాయణ, బాలరాజు నాయక్, వసంతకుమారి, శ్రీనివాసులు, రామకృష్ణారెడ్డి, సుబ్బారెడ్డి, గ్రామస్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే కూటమి ధ్యేయం

మైలవరం, జూలై 14(ఆంధ్రజ్యోతి): ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని టీఎన్ఎస్ఎఫ్ కడప పార్లమెంటు కార్యనిర్వాహణ కార్యదర్శి రామాంజనేయరెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని నార్జాంపల్లె గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు-ఇంటింటికి టీడీపీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడాది కాలంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు మార్తల రామాంజనేయరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, గురివిరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి : డీఎస్పీ

జమ్మలమడుగు, జూలై 14(ఆంధ్రజ్యోతి): సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని, జాగ్రత్తలు పాటించాలని డీఎస్పీ వెంకటేశ్వరరావు సూచించారు. సోమవారం సాయంత్రం స్థానిక సాయిపరమేశ్వర డిగ్రీ కళాశాల ఆవరణంలో విద్యార్థినులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవ్‌టీజింగ్ గురించి నష్టాలు, చర్యలు, అలాగే శక్తియాప్, డయల్ 100, 112, సైబర్ క్రైం తదితర వాటిపై వివరించారు. కార్యక్రమంలో సీఐ లింగప్ప, ప్రిన్సిపాల్ నాగేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.